


# విజయభాను




విశాఖపట్నం, గురువారం 07-03-2019 VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION సంపుటి : 42 సంచిక : 153 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# రాఫెల్ మాయం

- రక్షణ శాఖ నుంచే పత్రాలు చోరీ
- అటార్నీ జనరల్ కేకే వేణుగోపాల్
- సుప్రీంకోర్టుకు వెల్లడించిన కేంద్రం





న్యూఢిల్లీ: రాఫెల్ యుద్ధ విమానాల కొనుగోలుకు సంబంధించిన కీలక పత్రాలు రక్షణ మంత్రిత్వ శాఖ కార్యాలయం నుంచి మాయమయ్యాయి. ఈ పత్రాలు చోరీకి గురైనట్టు కేంద్ర ప్రభుత్వం తరపున అటార్నీ జనరల్ కేకే వేణుగోపాల్ సుప్రీంకోర్టుకు బుధవారం తెలిపారు.

రాఫెల్ యుద్ధ విమానాల ఒప్పందం విషయంలో దాఖలైన రివ్యూ పిటిషన్లపై అత్యున్నత న్యాయస్థానం ఇవాళ విచారణ జరిపింది.

సుప్రీంకోర్టులో వాదనలు సందర్భంగా లాయర్ ప్రశాంత్ భూషణ్ ఓ నోట్‌లో ఉన్న వివరాలు చదువుతుండగా వేణుగోపాల్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రశాంత్ భూషణ్ ప్రస్తావించిన డాక్యుమెంట్లు రక్షణ శాఖ నుంచి చోరీకి గురయ్యాయని, ప్రస్తుత, లేదా మాజీ ఉద్యోగులు ఈ దొంగతనానికి పాల్పడి ఉంటారని అన్నారు. దీనిపై దర్యాప్తునకు ఆదేశించినట్టు ఆయన కోర్టుకు తెలిపారు.

వార్తాపత్రికలో ప్రచురితమైన నోట్స్‌ను, రివ్యూ పిటిషన్‌కు జోడించిన వాటిని కోర్టు పరిగణనలోకి తీసుకోరాదని అటార్నీ జనరల్ వాదించారు. దేశభద్రతతో ముడిపడిన రక్షణ కొనుగోళ్ల వ్యవహారంపైనే కోర్టు విచారణ జరుపుతోందని ఆయన పేర్కొన్నారు. 'రక్షణ కొనుగోళ్ల వ్యవహారం ఎంత సున్నితమైనదో ఇటీవల ఘటనలు చెబుతున్నాయి. వీటి శల్యపరీక్ష (స్క్రూటినీ) వల్ల భవిష్యత్ కొనుగోళ్లపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఒప్పందాలు కుదుర్చుకునే విషయంలో దేశాలు వెనుకంజ వేయవచ్చు. కొందరు పార్లమెంటులో, టీవీ ఛానెల్స్‌లోనూ ఆటంకాలు సృష్టిస్తామని, అంతిమంగా కోర్టుకు వెళ్తామని అనే అవకాశాలు కూడా ఉంటాయి' అని రాఫెల్

తరువాయి 2లో..

# పథకం ప్రకారమే డేటా చోరీ..

**వాగ్దానాలు నిజాయితీగా అమలు చేస్తా**

**గవర్నర్ నరసింహన్‌తో వైఎస్ జగన్ భేటీ**



హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్ ప్రజల డేటా చోరీ, ఓట్ల తొలగింపు అక్రమాలపై ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం రాష్ట్ర గవర్నర్ నరసింహన్‌కు ఫిర్యాదు చేశారు. పార్టీ నేతలతో కలిసి వైఎస్ జగన్ బుధవారం సాయంత్రం 4.45 గంటలకు గవర్నర్ నరసింహన్‌తో రాజ్‌భవన్‌లో భేటీ అయ్యారు. డేటా చోరీ కేసు విచారణను వేగవంతం చేయాలని వైఎస్ జగన్ ఈ సందర్భంగా గవర్నర్‌కు విజ్ఞప్తి చేశారు. డేటా చోరీపై చంద్రబాబు చేసిన పనిని గవర్నర్‌కు వివరించారు.

### పథకం ప్రకారం డేటా చోరీ..

గవర్నర్‌తో భేటీ అనంతరం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ...దేశ చరిత్రలో ఇంత పెద్ద సైబర్ క్రైమ్ జరగలేదేమో అని, ఎన్నికల్లో ఎలాగైనా గెలిచేందుకు చంద్రబాబు కుట్రలు పన్నారు. ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి డేటా చోరీకి పాల్పడటం సైబర్ క్రైమ్ కాదా?. గవర్నర్‌కు ఇచ్చిన వినతిపత్రంలో చంద్రబాబు చేసిన పనిని వివరంగా ఇచ్చాం. దేశ చరిత్రలో ఇంతవరకు ఎప్పుడు ఇలాంటి సైబర్ క్రైమ్ జరగలేదు. ఒక పద్ధతి, పథకం ప్రకారం చంద్రబాబు నాయుడు రెండేళ్ల నుంచే ప్రజల

తరువాయి 2లో..

# కార్మికులు కాదు.. కర్మయోగులు

- పారిశుద్ధ్య కార్మికులకు మోదీ విరాళం
- కుంభమేళా కృషికి గుర్తింపుగా రూ.21 లక్షలు



దిల్లీ: కుంభమేళాలో పారిశుద్ధ్య కార్మికుల కృషికి దేశవ్యాప్తంగా ప్రశంసలు వచ్చిన విషయం తెలిసిందే. వారి పాదాలను కడిగి ప్రధాని మోదీ వారిని గౌరవించారు. ఆ కార్మికులను కర్మయోగిలుగా అభివర్ణించారు. తాజాగా మోదీ తన వ్యక్తిగత ఖాతా నుంచి రూ.21లక్షలు కుంభమేళా పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమ నిధికి విరాళంగా ఇచ్చారు. ఈ విషయాన్ని ప్రధానమంత్రి కార్యాలయం ట్విటర్ ద్వారా ప్రకటించింది. గతంలో పలు సందర్భాల్లో ఇచ్చిన విరాళాలను అందులో ప్రస్తావించారు. వాటికి కొనసాగింపుగా ఇది తాజా నిర్ణయం అని తెలిపారు.

ఇటీవల సియోల్ శాంతి పురస్కారం కింద లభించిన రూ1.3 కోట్లను నమామి గంగ పథకానికి విరాళంగా ఇచ్చిన విషయం తెలిసిందే. తనకు అందిన బహుమతులను వేలం వేయగా వచ్చిన రూ.3.40 కోట్లను సైతం నమామి గంగకు ఇచ్చేశారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రూ.21 లక్షలు గుజరాత్ ఉద్యోగుల ఆడపిల్లల చదువు కోసం విరాళంగా

తరువాయి 2లో..

# న్యాయం జరిగే వరకూ పోరాటం ఆపేది లేదు

**మోదీ నియంతలా వ్యవహరిస్తున్నారు .. ముగిసిన ఎంపీ రామ్మోహన్ దీక్ష**



ఇచ్ఛాపురం: వాల్తేర్ డివిజన్ సాధన, శ్రీకాకుళం జిల్లాలోని ఏడు రైల్వేస్టేషన్లు విశాఖ రైల్వే జోన్‌లో చేర్చాలని డిమాండ్ చేస్తూ తెదేపా ఎంపీ రామ్మోహన్ నాయుడు చేపట్టిన 15 గంటల దీక్ష ముగిసింది. ఇచ్ఛాపురం ఎమ్మెల్యే అశోక్‌తో కలిసి స్థానిక రైల్వేస్టేషన్ ఆవరణలో మంగళవారం సాయంత్రం ఆయన దీక్ష ప్రారంభించారు. బుధవారం ఉదయం పాఠశాల విద్యార్థినులు రామ్మోహన్‌కు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా రామ్మోహన్ మీడియాతో మాట్లాడారు. తమ డిమాండ్లను పూర్తిస్థాయిలో నెరవేర్చుకోవడానికి ఇలాంటి పోరాట మార్గాన్ని ఎంచుకోవాల్సి వచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోదీ మొండి వైఖరితో నియంతలా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు.

# గెలవలేమనే భయంతోనే ఓట్ల తొలగింపు

- ఓట్లు గల్లంతైన వారంతా జగన్‌ను నిలదీయాలి
- తెదేపా అధినేత, సీఎం చంద్రబాబు



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ఓట్ల తొలగింపు కుట్రలో ఏ1 నిందితుడు వైకాపా అధ్యక్షుడు జగనేనని.. ఫారం-7 దుర్వినియోగం ఆ పార్టీకి సిగ్గుచేటని తెదేపా అధినేత, సీఎం చంద్రబాబు విమర్శించారు. రాష్ట్రంలో ఓట్లు గల్లంతైన వారంతా జగన్‌ను నిలదీయాలని ఆయన పిలుపునిచ్చారు. ఎలక్షన్

తరువాయి 2లో..

# ఎమ్మెల్సీ ఎన్నికలకు 9మంది నామినేషన్లు అమోదం



విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ శాసనమండలి శ్రీకాకుళం-విజయనగరం - విశాఖపట్నం ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికలకు

తరువాయి 2లో..




# నల్గొండ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

**ఆర్టీసీ బస్సును ఢీకొన్న టాటా ఏస్**

**సంఘటనా స్థలిలో ఏడుగురు మృతి**

**ఆసుపత్రికి తరలిస్తుండగా మరొకరి మృతి**

కొండమల్లేపల్లి: నల్గొండ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఎనిమిది మంది మృత్యువాత పడ్డారు. కొండమల్లేపల్లి మండలం దేవతుపల్లి వద్ద ఆర్టీసీ బస్సు- టాటా ఏస్ వాహనం ఢీకొట్టడంతో ఏడుగురు అక్కడికక్కడే మృతిచెందగా.. హైదరాబాద్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మరొకరు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో గాయపడిన ఏడుగురిని మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు. వివరాల్లోకి వెళ్తే.. దేవరకొండ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న టాటా ఏస్ వాహనం టైరు

తరువాయి 2లో..



# సబ్సిడి విడుదల కోరుతూ డికెఎస్ఎస్, డిహెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో నేడు ధర్నా

నర్సీపట్నం : 2018-2019 సంవత్సరంలో ఎస్సీ, బిసి, ఈబిసి, ఒసిల స్వయం ఉపాధికై మంజూరైన సబ్సిడి సొమ్ము నేటికి విడుదలకు నోచుకోకపోవడాన్ని నిరశిస్తూ డికెఎస్ఎస్, డిహెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో ధర్నా చేపడుతున్నామని డికెఎస్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్ల చలపతిరావు, డిహెచ్‌పిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.అప్పలరాజు తెలిపారు. బుధవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ అన్ని కార్పొరేషన్లకు సంబంధించి విశాఖజిల్లాలో సుమారు 60 కోట్ల సబ్సిడి విడుదల కావల్సి ఉందన్నారు.దీని వలన స్వయం ఉపాధి కొరకు దరఖాస్తు చేసిన లబ్ధిదారులు బ్యాంకుల చుట్టూ ప్రదక్షణలు చేయడంతోనే ఈ ఆర్థిక సంవత్సరం ముగిసిపోయే ప్రమాదం ఉందన్నారు. సబ్సిడి సొమ్మును ఇతర పథకాలకు మళ్లిస్తున్నారనే ప్రచారం వలన లబ్ధిదారులు ఆవేదనతో ఆయా కార్పోరేషన్ల ఎదుట విశాఖపట్నంలో ఈ నెల 7న ధర్నా కార్యక్రమం చేపడుతున్నామని, తద్వారా ఆయా కార్పోరేషన్ల చైర్మన్లు ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి తక్షణం సబ్సిడి విడుదల చేయాలని లేనిపక్షంలో ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదని తెలిపారు.



మాట్లాడుతున్న డికెఎస్ఎస్. డిహెచ్‌పిఎస్ నాయకులు

కాత్రేనికోన పంచాయతీ వద్ద

## ఈవీయమ్‌లపై అవగాహన సదస్సు



కాత్రేనికోన : కాత్రేనికోన మండలం కాత్రేనికోన పంచాయతీ వద్ద బుధవారం స్థానిక వీఆర్వో వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఈవియమ్‌లపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పరిధిలోని ఓటర్ల కు ఓటును ఏవిధంగా వేయాలి. వేసిన ఓటును ఓటర్లు ఏవిధంగా చూసుకోవాలో వివ రించారు. ఓటు హక్కును ప్రతిఒక్కరూ విని యోగించు కోవాలని వీఆర్వో తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులు ఏఎస్ ఒ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


తెలుగుదేశం హయాంలో
గిరిజన ప్రాంతం అభివృద్ధిలో పరుగులు పెడుతోంది

అప్పన్న ఖజానాకు

## వివిధ వేలములు ద్వారా 1కోటి 75 లక్షల ఆధాయం



సింహాచలం : శ్రీవరాహ లక్ష్మీనరసింహ స్వామి(అప్పన్న) వారికి చెందిన వివిధ వ్యాపారాలు వాణిజ్య సముదా యా లకు సంబంధించిన హక్కులు పొందుటుకుగాను దేవస్థానం అధికారులు కొండాద్రిగువు విజయ రామరాజు కళ్యాణ మండపంలో నిర్వహించిన వివిధ వేలంపాటల ద్వారా అప్పన్న ఖజానాకు సుమారు 1కోటీ 75 లక్షల ఆధాయం స్వామికి చేకూరనుంది. సంవ త్సరకాలానికిగాను టోల్గేట్ 1కోటీ 14 లక్షల 90 వేలు పలుకగా స్వామివారికి ప్రధానదేవాలయంలో భక్తులు సమర్పించు కొబ్బరిముక్కలు వడిబియ్యం వివిధ ఫలాలుకుగాను 41లక్షల 59 వేలు పలుకగా కొండపైన ఫోటోలు తీసుకోను హక్కుకుగాను 12 లక్షల 56వేలు పలుకగా మిగతా వాణిజ్య సముదాయాలకు ఆసీలకుసంబంధించి మిగతా ఆధాయం అప్పన్నకి చేకూరనుంది.

ఈ వేలం పాటలో దేవస్థానం అధికారులు నక్కాన ఆనంద కుమార్ సూపెర్డెంట్ దాసరి బంగారునాయుడు సీనియర్ అసిస్టెంట్ రాజ్యలక్ష్మి ఇతర అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎల్‌ఎమ్‌ఎమ్‌కు భద్రతా అవార్డు

పెదగంట్యాడ : విశాఖ స్టీల్‌ప్లాంట్ హౌస్‌కీపింగ్ భద్రతలో ఎల్‌ఎమ్‌ఎమ్ విభాగానికి గ్రూప్-3లో ప్రధమ స్థానం సాధించింది. స్టీల్‌ప్లాంట్‌లో నిర్వహించిన భద్రత దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ జి బాలకిషోర్ చేతుల మీదుగా విభాగాధిపతి పిఎ నర్సరాజు, అధికారులు అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా విభాగాధిపతి మాట్లాడుతూ భద్రత విషయంలో రాజీలేకుండా ముందుకు సాగుతూ, అధిక ఉత్పత్తే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ ప్రసాద్, శర్మ, రమేష్, మంగ వెంకటరావు, బి మురళీరాజు, బి నాగరాజు, త్రినాద్, రాజు, ఎల్‌వి రమణ, సేఫ్టీ అధికారి సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ఆరోగ్యకేంద్రంలో మానసిక రుగ్మతలపై అవగాహనా కార్యక్రమం



సింహాచలం : 72వ వార్డు పరిధి సింహాచలం గ్రామీణ ఆరోగ్యకేంద్రంలో మానసిక రుగ్మతలపై మానసిక వైద్యనిపుణులు డాక్టర్ రవి డాక్టర్ భావన లు డాక్టర్ ఎంపీ జగదీష్ పర్యవేక్షణలో రోగులకు ఆశ వర్కర్స్ కు మానసిక రుగ్మతలు పై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా మానసిక వైద్యనిపుణులు డాక్టర్ రవి మాట్లాడుతూ వ్యాధిగ్రస్తులు మానసిక కుంగుబాటు ఆత్మహత్య భావాలు కలిగి ఉండటం మధ్యపానముకు బానిస గా మారటం ఆందోళన జీవితంపై అసహనం కలిగి ఉంటారని ఇటువంటి వారితో ఏ విధంగా ప్రవర్తించాలని అంశాలపై అవగాహన నిర్వహించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం పి జగదీష్ డాక్టర్స్ మురళి డాక్టర్ మురళీధర్ వాసుదేవరావు డాక్టర్ పార్వతి ఆరోగ్యకేంద్రం వైద్యులు జూనియర్ డాక్టర్లు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## బ్యాంకుసేవలు నిలిచిపోవడంతో ఇబ్బందిపడిన వినియోగదారులు




అనంతగిరి : అనంతగిరి మండలంలో ని కాశీపట్నం ఏస్‌బిఐ బ్యాంక్‌కు గిరిజనులు ఇటు వారపు సంతకు, బ్యాంకు సేవలు వినియోగించుకునేందుకు వినియోగదారులు అధికంగా వస్తుంటారు. ఈనేపథ్యంలో బుదవారం బ్యాంకుసేవలు నిలచిపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మహిళలకు రెండవ విడత చెక్కులను మార్చుకొనేందుకు యథావిధిగా కాశీపట్నం బ్యాంకుకు రావడంతో సర్వర్ సమస్యతో బ్యాంకు సేవలు నిలిచిపోయి మూతపడడంతో గిరిజన మహిళలు ఇబ్బందులు పడ్డారు.

## టీడీపీ సానుభూతి పరుల ఓట్లు తొలగింపు చేసిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలి వినతి పత్రం సమర్పించిన మండల టీడీపీ నాయకులు





సబ్బవరం : మండలంలోని టిడిపి సానుభూతి పరుల ఓట్లను తొలగించమని దరఖాస్తు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల టిడిపి నాయకులు పేర్కొన్నారు.మన రాష్ట్రంలో గత వారం రోజులుగా ఓటర్ల తొలగింపు దుమారం చెలరేగుతుంది. అమోమయంలో ఓటర్లు భయభ్రాంతులు చెందుతున్నారు. ఒక పార్టీపై ఒకరు ఫిర్యాదులు చేసుకుంటున్నారు. ఈ సంకటస్థితి నుండి ఎన్నికల కమీషన్ సరియైన నిర్ణయం తీసుకుంటుందని ఆశిస్తున్నాం. మండలంలో అనేక గ్రామాల్లో వైసిపి వారు టిడిపి ఓటర్లను ఓటర్ల జాబితా నుండి తొలగించమని దరఖాస్తు చేస్తుంది.ఈ నేపథ్యంలో అమృతపురం గ్రామంలో 120 మంది ఓటర్లను దరఖాస్తు చేసారని గండి ముత్యాలనాయుడు తహశీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. టిడిపి ఓటర్లను తొలగించామని దరఖాస్తు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తమకు న్యాయం చేయాలని తహశీల్దారుకు కోరారు.అనంతరం మండల టిడిపి నాయకులు కొటాన అప్పారావు, గండి ముత్యాలనాయుడు, శరగడం శంకర్రావు ఆధ్వర్యంలో టిడిపి కార్యకర్తలు సిఐ శ్రీనువాసరావుకు ఓట్ల తొలగింపుపై కఠిన చర్యలు తీసుకోవాలని, తమకు న్యాయం చేయాలని కోరారు. దానికి సిఐ శ్రీనువాసరావు స్పందించి సమగ్ర దర్యాప్తు చేసి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మిడతాడ మహలక్ష్మినాయుడు, గవర అప్పారావు, రేషిపూడి రమణ, పోతల కనకరాజు, క్ట్టిశీను, పల్లా తాతారావు, కొత్తూరు గెడ్డప్ప, మడ్డు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

### రాఫెల్ మాయం

డీల్ కేసులో రివ్యూ పిటిషన్లకు వ్యతిరేకంగా వేణుగోపాల్ తన వాదన వినిపించారు. ఫ్రెంచ్ కంపెనీతో కాంట్రాక్ట్ కుదుర్చుకునే విషయంలో అవకతవకలు జరిగాయని కాంగ్రెస్ సారథ్యంలోని విపక్ష పార్టీలు ఆరోపణలకు దిగడంతో రాఫెల్ డీల్ వ్యవహారం చుట్టూ కొద్దికాలంగా వివాదం ముసురుకుంది. ప్రశాంత్ భూషణ్, మాజీ మంత్రులు యశ్వంత్ సిన్హా, అరుణ్ శౌరీ గత ఏడాది సుప్రీంకోర్టును ఆశ్రయించారు. రాఫెల్ డీల్‌పై స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని వారు కోర్టును కోరారు. అయితే, రాఫెల్ డీల్ ఒప్పంద ప్రక్రియను సందేహించడానికి ఎటువంటి ప్రాతిపదిక లేదంటూ సుప్రీంకోర్టు గత ఏడాది డిసెంబర్ 14న ఇచ్చిన తీర్పులో కేంద్ర ప్రభుత్వానికి క్లీన్‌చిట్ ఇచ్చింది. ఒప్పందాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను కొట్టి వేసింది. అయితే, తీర్పును పునఃసమీక్షించాలని కోరుతూ దాఖలైన రివ్యూ పిటిషన్లపై విచారణ చేపట్టే అంశాన్ని పరిశీలిస్తామని ఇటీవల సుప్రీంకోర్టు పేర్కొంది.

### న్యాయం జరిగే వరకూ పోరాటం ఆపేది లేదు

తమకు న్యాయం జరిగే వరకు పోరాటాన్ని ఆపేది లేదన్నారు. జోన్ సరిహద్దులు, ఆదాయం తదితర అంశాలపై ఆంధ్ర, ఒడిశాతో ముందుగానే ఒక సమావేశం ఏర్పాటు చేసి పరిష్కరించి ఉంటే ప్రస్తుతం ఈ సమస్య ఉత్పన్నం అయ్యేదికాదని ఆయన అభిప్రాయపడ్డారు. కేవలం రైల్వే జోన్‌పైనే కాకుండా విభజన చట్టం ప్రకారం రాష్ట్రాభివృద్ధికి ఎంతెంత నిధులిచ్చారో బహిరంగ చర్చకు రావాలని భాజపా నేతలకు రామ్మోహన్ సవాల్ విసిరారు. పార్లమెంట్‌లో శ్వేతపత్రాలు విడుదల చేయమని కోరితే ఆ పార్టీకి సత్తా సరిపోలేదన్నారు. పోరాటాలతోనే తమ డిమాండ్లను సాధించుకుంటామని రామ్మోహన్ చెప్పారు.

### కార్మికులు కాదు.. కర్మయోగులు

ఇచ్చారు. ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో లభించిన బహుమతులను వేలం వేయగా వచ్చిన రూ.89.96 కోట్ల సొమ్మును సైతం ఆడపిల్లల చదువు కోసం ఏర్పాటు చేసిన కన్యా కేలవని నిధికి ఇచ్చేశారు.

### గెలవలేమనే భయంతోనే ఓట్ల తొలగింపు

మిషన్ 2019లో భాగంగా తెదేపా నేతలతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహిం చారు. ఫారం-7 దరఖాస్తులు 13 లక్షలు పంపుతారా అని వైకాపాను ఉద్దేశించి ఆయన ప్రశ్నించారు. బెంగళూరు,హైదరాబాద్ నుంచే ఈ కుట్రలు సాగాయని ఆరోపించారు. ఓటు జాబితాలో ఉందో లేదో సరిచూసుకోవాలని ప్రజలకు సీఎం పిలుపునిచ్చారు. 2004-09 మధ్య రౌడీయిజంతో రాష్ట్రం పరువు పోయిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో రౌడీయిజం లేకుండా చేశామని చంద్రబాబు చెప్పారు. తప్పులు చేయడం, శిక్షలు అనుభవించడం జగన్‌కు అలవాటుగా మారిందని ఆయన వ్యాఖ్యానించారు. తప్పులు చేసేవాళ్లు, నేరగాళ్లకే వైకాపాలో చోటు దక్కుతోందని చంద్రబాబు ఎద్దేవా చేశారు.

### పథకం ప్రకారమే డేటా చోరీ..

డేటాను చోరీ చేస్తున్నారు. ఆయన రెండేళ్ల నుంచి ఎన్నికల ప్రక్రియను మేనేజ్ చేస్తున్నారు. ప్రతిపక్షంలో ఉన్నాం కాబట్టి ఆరోపణలు చేస్తున్నామని కాదు. చేయకూడని పనిని చంద్రబాబు ఎలా చేశారని మీడియా కూడా ప్రశ్నించాలి. సేవా మిత్ర టీడీపీకి సంబంధించిన యాప్. ఆ యాప్‌ను తయారు చేసింది ఐటీ గ్రిడ్స్ కంపెనీ. ఆధార్ వివరాలు ప్రైవేట్ కంపెనీల వద్ద ఉండకూడదు. సేవా మిత్ర యాప్‌లో ఆధార్‌లో వివరాలు దొరకడం క్రైమ్ కాదా?. కలర్ ఫోటోతో ఉన్న ఓటర్ల జాబితా ఎలా బయటకు వచ్చింది. ఆ జాబితా ఐటీ గ్రిడ్స్ కంప్యూటర్లలో ఎలా కనబడతోంది. ఏపీ ప్రజల బ్యాంక్ ఖాతా వివరాలు సేవా మిత్ర యాప్‌లో ఎలా ఉన్నాయి. వ్యక్తిగత వివరాలు ప్రయివేట్ సంస్థల వద్ద ఉండనే ఉండకూడదు. ప్రభుత్వమే ఇంటింటికి పంపి సర్వేలు చేయించి ఆ డేటాను కూడా సేవా మిత్రలో పొందుపరిచారు. ఇలాంటి సైబర్ క్రైం రాష్ట్రంలోనే కాదు బహుశా దేశంలో కూడా జరిగి ఉండదేమో. ఐటి గ్రిడ్స్ అనే కంపెనిపై దాడులు జరిగినపుడు అనేక వివరాలు బయటకు వచ్చాయి. టీడీపీకి సంబంధించిన సేవామిత్ర అనే యాప్. ఇది ఎవరు తయారు చేశారు అంటే ఐటీ గ్రిడ్స్ అనే సంస్థ. ఈ యాప్ వద్ద ఉండకూడని డేటా ఉంది. ప్రైవేటు వ్యక్తులు సంస్థల వద్ద ఉండకూడని సమాచారం ఏ రకంగా కనబడతున్నాయి. ఆధార్ వివరాలు ప్రైవేటు కంపెని కంప్యూటర్లలో దొరకడం సబబేనా?. ఇది క్రైమ్ కాదా?. ఆధార్ వివరాలు కాకుండా ఓటర్ ఐడీ, డేటా విత్ కలర్ ఫొటోస్...మాస్టర్ కాపీ అనేది ఎవరికి అందుబాటులో ఉండదు. ఏ రకంగా అది ఐటి గ్రిడ్స్ కంపెనీలో కనబడుతోంది. టీడీపీ అధికారిక వెబ్‌సైట్‌లో ఏ రకంగా ఉంది. రాష్ట్రంలో ప్రజలకు సంబంధించిన బ్యాంక్ ఖాతా వివరాలు కూడా వారి వద్ద లభించాయి. ఇవి ఏరకంగా ప్రత్యక్షం అవుతున్నాయి. సేవామిత్రాలో ప్రజలకు సంబంధించిన బ్యాంక్ ఖాతా వివరాలు ఎలా వచ్చాయి. అంటే దీని అర్థం ఏమిటి?

జనవరిలో ఎన్నికల కమిషన్‌ను కలసి 24 పెన్ డ్రైవ్‌లు ఇచ్చి 54 లక్షల ఓట్లకు సంబంధించి సమాచారం ఇచ్చాం. తెలుగుదేశం పార్టీ ఇలా చేస్తుందని ఫిర్యాదు చేసి వచ్చాం. దానిలో భాగంగా ఫారం-7 పూర్తి చేసి ఎన్నికల కమిషన్‌కు ఇచ్చాం. ఇక్కడ దొంగ ఓట్లు ఉన్నాయి. వాటిని తొలగించమని విచారణ చేసి ఆ నిర్ణయం తీసుకోమన్నాం. మేం ఈ కార్యక్రమం చేస్తుంటే ఏపీ పోలీసులను పంపించి ఫారం-7 పెట్టిన వారిపై వేధింపులు ప్రారంభించారు. ఎన్నికల కమిషన్ అనేది స్వతంత్ర సంస్థ. ఫారం 7 పూర్తి చేసి,1950 అనే నెంబర్‌కు ఎస్ఎంఎస్ చేస్తే మీరు ఓటర్ అవునా కాదా అనే విషయం తెలుస్తుంది. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలి. ఏమాత్రం తప్పు చేస్తున్నామనే భావన లేకుండా ఇష్టం వచ్చినట్లుగా ఓటర్లను తొలగించడం, అక్రమంగా నకిలీ ఓట్లు నమోదు చేయించడం నేరాలు. ఇలాంటి నేరాలకు పాల్పడ్డ వ్యక్తి ముఖ్యమంత్రిగా కొనసాగడం దారుణం. ఈ విషయాలు అన్నీ గవర్నర్ దృష్టికి తీసుకువెళ్లాం. చంద్రబాబు నాయుడు, ఆయన తనయుడు నారా లోకేష్ ఇద్దరూ కూడా చేసింది జైలుకు వెళ్లాల్సిన నేరాలు. ఆ టాపిక్‌ను డైవర్ట్ చేసే కార్యక్రమాన్ని చేస్తున్నారు. ఫారం 7 దరఖాస్తు చేయడం తప్పన్నట్లుగా ప్రచారం చేయడం ప్రారంభించారు. దొంగతనం ఎక్కడ జరిగితే అక్కడ కేసు పెడతారు. ఐటి గ్రిడ్స్ చేయకూడని పనులు హైదరాబాద్‌లో చేస్తుంటే ఇక్కడే కేసు పెడతారు కదా. ఇదేదో ఆంధ్రాకు, తెలంగాణా రాష్ట్రాల మధ్య గొడవన్నట్లు క్రియేట్ చేస్తున్నారు. తప్పు దోవ పట్టిస్తూ వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు. ఎంత అన్యాయం అండి. 59 లక్షల ఓట్లకు సంబంధించిన వివరాలు ఎన్నికల కమిషన్‌కు అందించాం. వెరిఫై చేసి దానిలో తప్పుంటే తీసేయండి అని కోరాం. ఫారం 7 అనేది రిక్వెస్ట్ ఫర్ ఎంక్వయిరీ. అలా చేయడం తప్పు కాదు, నేరం కాదు. అని అన్నారు. వైఎస్ జగన్‌తో పాటు గవర్నర్‌ను కలిసినవారిలో వైఎస్సార్ సీపీ నేతలు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, పిల్లి సుభాష్ చంద్రబోస్, కొలుసు పార్థసారథి, రాజన్న దొర, ఆదిమూలపు సురేష్, కొడాలి నాని తదితరులు ఉన్నారు.

*వాగ్దానాలు నిజాయితీగా అమలు చేస్తా*

పార్టీ మేనిఫెస్టోలో చేసే వాగ్దాలన్నీ నిజాయితీగా చేస్తామని వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మరోసారి స్పష్టంచేశారు. మేనిఫెస్టో కమిటితో బుధవారం లోటస్‌పాండ్‌లో వైఎస్ జగన్ భేటీ అయిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాగ్దానాలు చేయడంలో తమకు ఏ పార్టీతోనూ పొత్తులేదని అన్నారు. అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను పరిగణలోకి తీసుకుంటామని, పాదయాత్రలో ప్రజలకిచ్చిన హామీలన్నింటినీ మేనిఫెస్టోలో పొందుపరుస్తామని పేర్కొన్నారు. తమ పార్టీ మేనిఫెస్టో సంక్షిప్తంగా అందరికీ అర్థమయ్యేలా ఉంటుందని వెల్లడించారు. రాష్ట్రంలోని కౌలురైతులకు న్యాయం చేసేలా తమపథకాలను రూపొందిస్తున్నారని వైఎస్ జగన్ తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఆయన పలు సూచనలు చేశారు.

### ఎమ్మెల్సీ ఎన్నికలకు 9మంది నామినేషన్లు అమోదం

సంబందించి బుధవారం అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లను జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ కె.బాస్కర్ పరిశీలించారు. ఈ నెల 25వ తేది నుండి నోటిఫికేషన్ వెలువడిన నాటినుండి చివరి రోజు మంగళవారం (మార్చి 05) నాటికి మొత్తం తొమ్మిది మంది అభ్యర్థులు 21 సెట్ల నామినేషన్లను దాఖలు చేయడం జరిగింది. అభ్యర్థులు గాదె శ్రీనివాసులు నాయుడు రెండు, ఆడారి కిషోర్ కుమార్ 4, బాలకృష్ణ జన్నెలకి, నూకల సుర్యప్రకాష్, పాకలపాటి రఘువర్మ 3, ఉప్పాడ నీలం 2, పాలవలస శ్రీనివాసరావు ఒకటి, బండారు సన్యాసినాయుడు 2, గాది బాలగంగాధర్ తిలక్ ఒక సెట్టు నామినేషన్లను దాఖలు చేసారు. జిల్లా ఎన్నికల అధికారి నామినేషన్లను పరిశీలించి ఆమోదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరికైన అభ్యర్థుల మీద అభ్యంతరాలుంటే తెలియజేయవచ్చునన్నారు. అభ్యర్థులు సమర్పించన ఎఫిడవిట్లు, డాక్యుమెంట్లు వెబ్ సైట్‌లో పెట్టడం జరిగిందని దానిలో పరిశీలించుకోవచ్చునన్నారు. ఈ నెల 8వ తేదీ మధ్యాహ్నం 3 గంటల లోపల ఉప సంహరణకు అవకాశం ఉంటుందన్నారు. ఈ ఉపసంహరణకు సంబందించి వ్యక్తిగతంగా అభ్యర్థిగాని లేదా సదరు అభ్యర్థి రాత పూర్వకంగా తాము నియమించుకొన్న ఏజెంటు ద్వారా లిఖిత పూర్వకంగా అంది ంచాల్సి ఉంటుందన్నారు.

### నల్గొండ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

చెన్నారం వద్ద పేలిపోయింది. దీంతో ఆ వాహనం అదుపుతప్పి ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో టాటా ఏస్‌లోని ఏడుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. గాయపడిన వారిని చికిత్సనిమిత్తం దేవరకొండ ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యుల సూచనమేరకు మెరుగైన వైద్యం కోసం పలువురిని హైదరాబాద్ తరలిస్తుండగా మరో వ్యక్తి ప్రాణాలు కోల్పోడంతో మృతుల సంఖ్య ఎనిమిదికి చేరింది. మృతుల్లో ముగ్గురు మహిళలు ఉన్నారు. ఈ ఘటన సమాచారం తెలుసుకున్న పోలీసులు మృతుల వివరాలను సేకరిస్తున్నారు. మృతుల్లో డ్రైవర్ మహేశ్‌తో పాటు గోవర్ధన్, ఆకుల శ్రీను, నీలా వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. మృతుల పూర్తి సమాచారం ఇంకా తెలియాల్సి ఉంది.

# యలమంచిలి రైల్వేస్టేషన్‌లో డిజిటల్ బోర్డు ఏర్పాటు చేయాలి

యలమంచిలి రూరల్‌: యలమంచిలి రైల్వేస్టేషన్‌లో రిజర్వేషన్ చేయించుకున్న ప్రయాణికుల సౌకర్యార్థం కోసం డిజిటల్ బోర్డులు ఏర్పాటు చేయాలని పలువురు ప్రయాణికులు కోరుతున్నారు. రిజర్వేషన్ చేయించుకున్న ప్రయాణికులకు కంపార్ట్‌మెంట్ ఎక్కడ నిలుస్తుందో తెలియక రైలు వచ్చే సమయంలో పరుగులు తీయాల్సి వస్తుందని పలువురు తెలిపారు. ముఖ్యంగా కుటుంబాలతో వెళ్లే వారు మరింత ఇబ్బందులు పడుతున్నారు. స్టేషన్‌లో ఏ బోగి ఎక్కడ ఆగుతుందో తెలిపే బోర్డు లేకపోవడంతో అష్టకష్టాలు పడుతున్నామని పలువురు ప్రయాణికులు తెలిపారు. ఈ విషయాన్ని పలుమార్లు అనకాపల్లి ఎంపి ముత్తంశెట్టి శ్రీనివాసరావు దృష్టికి తీసుకువెళ్లామని, కానీ సమస్య పరిష్కారం కాలేదన్నారు. ఇప్పటికైనా రైల్వే అధికారులు స్పందించి ఇక్కడ డిజిటల్ బోర్డు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

## మహిళపై అత్యాచారాలు నివారించాలి

కొయ్యూరుః దేశంలో మహిళలపై పెరుగుతున్న అత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాడాలని, అందుకు ప్రతీ ఒక్కరూ ప్రజాయుద్ధంలో భాగస్వాములు కావాలని పిలుపునిస్తూ కొయ్యూరు మండల వ్యాప్తంగా మావోయిస్టుల కరపత్రాలు, వాల్‌పోస్టర్లు వెలిశాయి. ఈ నెల 8న అంతర్జాతీయ శ్రామిక పోరాట దినాన్ని పురస్కరించుకొని సిపిఐ మావోయిస్టు గాలికొండ ఏరియా కమిటీ పేరుతో ఇవి ఉన్నాయి. మండలంలోని చింతవానిపాలెం, గరిమండ, అన్నవరం, కన్నవరం, ముకుడుపల్లి తదితర కొండలపై గల పలు గ్రామాలతో పాటు కొయ్యూరు మల్లికార్జునస్వామి ఆలయం పరిసరాల్లో కనిపించాయి. అంతర్జాతీయ మహిళా పోరాట దినం వర్ధిల్లాలని, మహిళలపై జరుపుతున్న అమానుష హింస, దాడులకు వ్యతిరేకంగా పోరాడాలని రాసి ఉంది.

### మైక్రో పాకెట్ల వారీగా పారిశుధ్య నిర్వహణకు

# కార్యాచరణ రూపొందించండి

32వ వార్డు పరిశీలన - పర్యటన

వార్డు పారిశుధ్య నిర్వహణ పట్ల అసంతృప్తి

పారిశుధ్యం పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలి

రోడ్ మార్జినన్స్‌ను సక్రమంగా నిర్వహించండి

ఓపెన్ పోగులు లేకుండా చూడండి

జివిఎంసి కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం: మైక్రో పాకెట్ల వారీగా పారిశుధ్య నిర్వహణకు కార్యాచరణ రూపొందించాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ ఆదేశించారు. నాలుగవ జోన్ 32వ వార్డు కార్యాలయం, వార్డును బుధవారం సందర్శించి పలు సూచనలు చేశారు. శతశాతం శానిటేషన్ నిర్వహణ లక్ష్యం కావాలని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రత్యేక అధికారులు సర్వయిలెన్స్, ఖాళీ స్థలాల గుర్తింపు, డ్రెయిన్ల పరిశుభ్రతను పర్యవేక్షించాలని ఆదేశించారు. పారిశుధ్యం పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని, దోమల ఉత్పత్తి కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. దోమల నిర్మూలన, వ్యాధిరహిత నగరంగా తీర్చిదిద్దడం లక్ష్యం కావాలని హితవు పలికారు.

తడి-పొడి చెత్త సేకరణ సమయాలను ఖచ్చితంగా ప్రజలకు తెలియజేయాలని ఆదేశించారు. 32వ వార్డు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని పేర్కొన్నారు. రోడ్ల మార్జిన్లను నిర్వహించాలని ఓపెన్ పోగులు లేకుండా చూడాలని కోరారు. 32వ వార్డు పారిశుధ్యం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు.

పర్యటనలో జోనల్ కమిషనర్ రమణమూర్తి, ఇ.ఇ నరశింహారావు, ఏసిపి లింగేశ్వరరెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పాండురంగ తదితరులు పాల్గొన్నారు. తోలుత జోనల్ కమిషనర్ల వారీగా కార్యక్రమాలను గురించి పలు సూచనలు చేశారు.

# శంకుస్థాపన చేసినచోటే ఆసుపత్రి నిర్మించాలి

## ఈఎస్‌ఐ డిస్పెన్సరీ వద్ద ధర్నా

గాజువాకః ఈఎస్‌ఐ హాస్పిటల్ వెంటనే శంకుస్థాపన చేసిన స్థలంలో షీలా నగర్ నందు నిర్మించాలి అని ధర్నా గాజువాక పంతులుగారి మేడ దగ్గర మరియు కూర్మన్నపాలెం దగ్గర ఈఎస్‌ఐ డిస్పెన్సరీ వద్ద జరిగింది. కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం స్టీల్ ప్లాంట్ ఏరియాకు సంబంధించి కూర్మన్నపాలెం ఆటోనగర్ గాజువాక ఏరియాకు సంబంధించి పంతులుగారు మేడ దగ్గర ఉన్న ఈఎస్‌ఐ డిస్పెన్సరీ వద్ద సిఐటియు ధర్నా నిర్వహించింది . విశాఖపట్నం 3 జిల్లాల కేంద్రంగా గాంధీ గ్రామంలోని ఈఎస్‌ఐ హాస్పటల్ శిధిలావస్థలో ఉన్నందున షీలానగర్‌లో ఇఎస్‌ఐ ఆసుపత్రి నిర్మాణం కోసం అప్పటి కేంద్ర మంత్రి పస్తుతం ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు తదితరులు శంకుస్థాపన చేశారు.

మూడు సంవత్సరాలు గడిచినా ఇంతవరకు నిర్మాణం ప్రారంభం కాలేదు. బుధవారం సిఐటియు నాయకత్వంలో కార్మికులు ఆందోళన నిర్వహించారు. గత 6 నెలల క్రితం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి పితాని సత్యనారాయణ, స్థానిక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస రావు, కేంద్ర ఈఎస్‌ఐ అధికారులు సమావేశమై ఈఎస్‌ఐకి కేటాయించిన స్థలంలో హాస్పటల్ నిర్మాణం చేస్తానని హామీ ఇచ్చారు.

కానీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది. వెంటనే ఈఎస్‌ఐ హాస్పటల్‌లో నిర్మాణం చేయాలని లేకపోతే ఈ స్థలం కబ్జా అవుటకు గుసగుసలు వినబడుతున్నాయి అని అన్నారు. కనుక ఈ ఆందోళన కార్యక్రమం చేస్తున్నట్టు నాయకులు జి సుబ్బారావు, కె.వి రమణ, రాము, నాగరాజు, బాలరాజు, నమ్మి రమణ, వి వి రమణ తదితరులు పాల్గొన్నారు.

## కేజిబివి విద్యార్థులకు బంగారు పతకాలు

రోలుగుంటః మండలంలోని రోలుగుంట కేజిబివి విద్యాలయం విద్యార్థులు సైన్సు, మ్యాథ్స్ ఒలింపియాడ్ పోటీల్లో బంగారు పతకాలు సాధించారు.

గత ఏడాది నవంబర్‌లో నిర్వహించిన జాతీయ సైన్స్, మ్యాథ్స్ ఒలింపిడియాడ్ కాంపిటేషన్‌లో విద్యార్థులు పాల్గని మంచి ప్రతిభ కనబరిచారు. మ్యాథ్స్ ఒలింపిడ్‌లో ఎల్.జ్యోతి, ఎం.హేమదుర్గ భవానీ, వై.వెంకటపద్మ, జి.దివ్య సైన్సు ఒలింపియాడ్‌లో ఎం.వెంకటగిరిజ గోల్డ్ మెడల్స్‌ను సాధించారు. ఈ సందర్భంగా విద్యాలయం ఇన్‌చార్జ్ ఎస్‌ఒ పూర్ణిమ విద్యాలయం యాజమాన్య కమిటీ, సహ ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

# బకాయి జీతాలు వెంటనే చెల్లించాలి

## సిఐటియు డిమాండ్



విశాఖపట్నంః కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల విద్యాలయాల (కెజిబివి)లో పని చేస్తున్న బోధనేతర సిబ్బందికి గత 5 నెలలుగా (2018 అక్టోబర్ నుండి 2019 ఫిబ్రవరి వరకు) జీతాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని సిఐటియు డిమాండ్ చేస్తోంది. వీరికి వెంటనే జీతాలు చెల్లించాలని కెజిబివి కాంట్రాక్టు ఎంప్లాయీస్ అసోషియేషన్ (సిఐటియు) డిమాండ్ చేస్తోంది. సర్వశిక్షాభియాన్ ఆధీనంలో కెజిబివి బోధనేతర సిబ్బంది అకౌంటెంట్, ఎ.ఎన్.ఎం., వంట కుక్కులు, కమాటీలు, స్వీపర్లు జిల్లాలో సుమారు 400 మంది ఉన్నారు. వీరంతా గత అక్టోబర్ వరకు పనిచేసిన కాంట్రాక్టు అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీల కాలపరిమితి ముగియడంతో అప్పటి నుండి రాష్ట్రవ్యాప్తంగా ఎ.జి.ఎస్. అనే మరో ఏజెన్సీకి ఈ కాంట్రాక్టు ఇవ్వడమైనది. ఈ ఏజెన్సీ వచ్చినప్పటి నుండి బోధనేతర సిబ్బందికి జీతాలు ఇవ్వకపోయినా జిల్లా అధికార్లు కానీ, ప్రభుత్వం గానీ కనీసం పట్టించుకోలేదు. ఏజెన్సీ నిర్వాహకులను అడుగుతుంటే సరైన సమాధానం చెప్పడంలేదు.

జిల్లాలో ఉన్న 32 కెజిబివిలలో పనిచేస్తున్న బోధనేతర సిబ్బందికి వచ్చేవి అరకొర వేతనాలు మాత్రమే. వీరికి కనీసవేతనం 18 వేలు ఇవ్వాలని కోరుతున్నా ప్రభుత్వం ఇప్పించడంలేదు. మరోవైపు ఏజెన్సీలకు కోట్లాది రూపాయలను అప్పనంగా ధారపోస్తున్నారు. నిర్ణయించిన జీతాలు కూడా సకాలంలో ఇవ్వకుండా వీరి జీవితాలతో ఆటలాడుతున్నారు. 24 గంటలూ సేవలు చేయించుకుంటున్నా ప్రభుత్వమే నేరుగా జీతాలు చెల్లించాలని, మినిమమ్ టైమ్‌స్కేల్ పెట్టాలని ఎప్పటి నుండో డిమాండ్ చేస్తున్నా అమలు చేయడంలేదు. పైగా రెండేళ్లకొకసారి ఏజెన్సీలను మార్చడం ఏజెన్సీల ఇష్టానుసారంగా వ్యవహరించడంతో మధ్యలో సిబ్బంది తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో పనిచేయాల్సి వస్తోంది.

కాబట్టి ఈ ప్రాజెక్టును చూస్తున్న సర్వశిక్షాభియాన్ ప్రాజెక్టు డైరెక్టర్, జిల్లా కలెక్టర్ వెంటనే కలుగజేసుకుని కెజిబివి బోధనేతర సిబ్బందికి వెంటనే 5 నెలల బకాయి జీతాలు విడుదల చేయాలని లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమించాల్సి వస్తోందని ప్రభుత్వానికి తెలియజేస్తున్నారు.

## 18 నుంచి అంగన్వాడీ కేంద్రాలకు ఒంటిపూట బడులు

రావికమతంః మండలంలోని అంగన్వాడీ కేంద్రాలకు వేసవి దృష్ట్యా ఈ నెల 18 నుంచి జూన్ 9వ తేదీ వరకు ఒంటి పూట బడులు నిర్వహించనున్నట్లు సిడిపిఒ వి.మంగతాయారు తెలిపారు. ఈ మేరకు ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడారు. ప్రాజెక్టు పరిధిలోని మూడు మండలాల్లోని కేంద్రాలు ఉదయం 8 నుంచి 11 గంటల వరకు పని చేస్తాయన్నారు. కార్యకర్తలు, ఆయాలు మాత్రం మధ్యాహ్నం 3 గంటల వరకు కేంద్రంలోనే ఉండాలన్నారు. అలాగే మే 1నుంచి 15 వరకు వర్కర్లకు, మే 16 నుంచి 31వ తేదీ వరకు హెల్పర్లకు సెలవులు ఉంటాయని చెప్పారు.

## పల్స్‌పోలియోను విజయవంతం చేయాలి

నాతవరంః ఈ నెల 10వ తేదీ పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాతవరం వైద్యాధికారి ఎస్.ప్రసన్న కోరారు. మండలంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసేందుకు 29 బూత్‌లు ఏర్పాటు చేశామన్నారు. తాండవ జంక్షన్‌లో మొబైల్ కేంద్రం ఏర్పాటు చేశామని ఆమె వివరించారు. పల్స్‌పోలియో కార్యక్రమం నిర్వహించేందుకు 189 సిబ్బందితో రెండు రూట్లు ఏర్పాటు చేశామని చెప్పారు. మండలంలో 1996 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

## శృతిలయ గోడ పత్రిక ఆవిష్కరణ



విశాఖపట్నంః మహానగర విశాఖలో నూతనంగా ఆవిర్భవించబోతున్న శృతిలయ సినీ సంగీత సంస్థ గోడ పత్రికను డాబాగార్డెన్స్ శివాలయం ఎదురుగా గల సంస్థ కార్యాలయం ప్రాంగణంలో గీతం అధ్యక్షుడు ఎం. శ్రీభరత్ బుధవారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన సంస్థ ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడుతూ సంగీతానికి ప్రాధాన్యతను ఇచ్చే "శృతిలయ" పేరున సంస్థను స్థాపించి తద్వారా చక్కని సినీ సంగీత కార్యక్రమాలు చేపట్టాలనే ఉద్దేశ్యంతో నూతన సినీ సంగీత సంస్థను స్థాపించడం ప్రశంసనీయమన్నారు.

భవిష్యత్తులో సంస్థ ద్వారా చక్కని సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టి మహానగర విశాఖలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అభినందించారు.

ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు వి.ప్రభాకర్, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, మెలోడి సత్యనారాయణ, ప్రముఖ న్యాయవాది ఎస్.ఎస్.రాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సౌకర్యం కల్పించండి

జి.కె.వీధిః విశాఖపట్నం జిల్లా జి.కె.వీధి మండలం ఎ.దారకొండ పంచాయితీ చిలకవీధి, నల్లముక్క, గాజుపాకలు, దుర్గం, కాకిలగెడ్డ, ఏనుగొంది, రొయ్యిలగెడ్డ గ్రామాలకు స్వాతంత్ర్యం వచ్చి 70ఏళ్ళు అవుతున్నా నేటికీ కరెంట్ లేక కటికచీకటిలో కిరోసిన్ దీపాలతో బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నారు. ఏ చిన్న ఆరోగ్య సమస్య, ఇతర సమస్యలు వున్నా రాత్రిపూట బయటకి వచ్చే పరిస్థితిలేదు.

గతంలో జి.కె.వీధి మండలంలో వున్న 7 పంచాయితీలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని పెద్దఎత్తున ఆందోళన నిర్వహిస్తే ఎ.దారకొండ పంచాయితీ గొల్లపల్లి, పెద్దంపల్లి, తడకపల్లి గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించారు. అది కూడా పెద్దంపల్లి, తడకపల్లి గ్రామాల్లో ఒక వీధికి వేసి మరొక వీధికి వెయ్యలేదు. సోలార్ విద్యుత్ అందించాలని ఏర్పాటు చేసిన సోలార్ కూడా 6సంవత్సరాల నుండి పనిచేయడంలేదు. ఈ విషయంపై అనేక మార్లు విన్నవించినా పట్టించుకోవడంలేదు. సోలార్ ఏర్పాటు చేసిన కంపెనీలు మందలించిన సందర్భాలు లేకపోవడంతో వారి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.

ఏజెన్సీ ప్రాంతంలో సోలార్ వ్యవస్థ అంత ఉపయోగం ఉండదని సోలర్ నిపుణులు తెలియజేస్తున్నారు. విద్యుత్ టారిఫ్‌లపై జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా కూడా ఇదే విషయంపై ఫిర్యాదు చేసినా ఇప్పటికే చర్యలు తీసుకోలేదు. ఈ పంచాయితీ సీలేరు విద్యుత్ ప్రాజెక్టుకు కేవలం 35 కిలో మీటర్లు దూరంలోనే వున్నా వీరికి విద్యుత్ సౌకర్యం లేకపోవడం విచారకరం.

కావున తమరు వెంటనే జోక్యం చేసుకొని ఎ.దారకొండ పంచాయితీలో వున్న అన్ని గ్రామాలకు శాశ్వత కరెంట్ స్థంబాలు వేయాలి. సీలేరు ప్రాజెక్టు ద్వారా 24 గంటలు కరెంట్ సదుపాయం అందేలా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

## అభయాంజనేయ స్వామిని దర్శించుకున్న సీతారాం



అనకాపల్లి : కశింకోట మండలం పేరంటాలుపాలెం గ్రామంలో ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ 9 వ వార్షికోత్సవం సందర్భంగా జనసేన పార్టీ నాయకులు కొణతాల సీతారాం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్న సమారాధనను ఆయన ప్రారంభించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు సీతారాంను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షేక్ ఉమర్, దాడి బుజ్జి, కాండ్రేగుల సునీల్, సురభి హరీష్, గల్లా వినోద్, దాడి పరదేశి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# చింతలపూడి ఖబడ్దార్!

## ఒక సామాన్య జనసైనికుడి హెచ్చరిక



అనకాపల్లి... అనకాపల్లి జనసేన పార్టీ ని చిన్న చూపు చూస్తున్నావు.. జనసేన పార్టీకి ఇక్కడ బలం లేదంటున్నావు.. అసలు ఎవరు నువ్వు ఇక్కడకు రావడానికి? మరోసారి ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబడ్దార్.. అంటూ జనసేన పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య ను అనకాపల్లి పట్టణ జనసేన కార్యకర్త, ఎస్జిఎఫ్ నాయకుడు తాడి గోపీనాథ్ హెచ్చరించడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఇటీవల జనసేన అనకాపల్లి పార్లమెంటు కార్యాలయం ప్రారంభోత్సవ సభలో ఇక్కడ జనసేన పార్టీ బలహీనంగా ఉందంటూ చింతలపూడి చేసిన వ్యాఖ్యలపై గోపీ తీవ్రంగా స్పందించారు. ఈ సందర్భంగా ఉద్వేగభరితంగా మాట్లాడుతూ జనసేన పార్టీలో కొణతాల సీతారాం చేరిన తర్వాత పార్టీ ప్రధాన ప్రతిపక్షంగా మారి పోరాడుతోందన్నారు. అలాంటి స్థాయిలో ఉన్న పార్టీ ప్రతిష్టను దెబ్బ తీసే విధంగా మాట్లాడడం వెనుక ఉన్న అసలు విషయం బయటపడాల్సిన అవసరం ఉందని చెప్పారు. అనకాపల్లి జనసేన పార్టీలో గ్రూపులు సృష్టించి పార్టీని దిగజార్చేలా వ్యవహరిస్తున్న చింతలపూడి మీద అధిష్టానం దృష్టి సారించి, ఇక్కడ పార్టీని కాపాడే దిశగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా గోపీనాథ్ కోరారు.

## రాజధానికి తరలివెళ్ళిని తెలుగు తమ్ముళ్ళు

### అనకాపల్లి సీటుపై ఉత్కంఠ

అనకాపల్లి : అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గంకు చెందిన తెలుగుతమ్ముళ్ళు రాజధాని అమరావతికి తరలివెళ్ళారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు పార్లమెంట్ నియోజకవర్గం లోని 7 అసెంబ్లీ నియోజక వర్గాలకు చెందిన ముఖ్యమైన కార్యకర్తలకు ఆహ్వానం పంపారు. వీరంతా గురువారం ముఖ్యమంత్రితో పార్టీ కార్యాలయంలో భేటీ కానున్నారు. పార్లమెంట్ అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్ధులను కరారు చేసేందుకు నిర్ణయం తీసుకోవటానికి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయటంతో అందరిలోనూ ఉత్కంఠ నెలకొంది. అనకాపల్లి ఎమ్మెల్యే పీలా అనుచరులతో పాటు వ్యతిరేకులు కూడా ఈ సమావేశానకి తరలి వెళ్ళారు. అనకాపల్లి టిక్కెట్టును పలువురు ఆశించడంతో పాటు పీలాకు టిక్కెట్టు రాదని జరుగుతున్న ప్రచారం మూలంగా ఈ సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది. అనకాపల్లి ఎం.పీ. అభ్యర్థిగా కొణతాల రామకృష్ణ, శాసనసభ అభ్యర్థిగా పంచకర్ల రమేష్‌బాబు పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. మహిళా కోటాలో కాండ్రేగుల సత్యవతి పేర్లు కూడా తెరపైకి వచ్చింది. సీనియర్ నాయకులు పోలనాటి అప్పారావు కూడా టిక్కెట్టు కేటాయించాలని ఇటీవల చంద్రబాబుని కోరారు. ఈ పరిణామాల నేపధ్యంలో చంద్రబాబు తీసుకోనే నిర్ణయం ఉత్కంఠతను రేకెత్తిస్తుంది. వెళ్ళిన వారిలో ఎమ్మెల్సీ అభ్యర్థి నాగజగదీశ్, డాక్టర్ సత్యవతి దంపతులు, ధనమ్మ, కోణతాల సావిత్రి, డాక్టర్ కెకెవిఎ నారాయణరావు, పంచదార్ల లక్ష్మి, తాకాశి బాబు, పోలనాటి అప్పారావు, బి.యస్ఎమ్‌కె జోగినాయుడు తదితరులు ఉన్నారు.

## ఓటు తొలగింపు దరఖాస్తుల విచారణ

నర్సీపట్నం : ఓట్ల తొలగింపునకు వచ్చిన వాటిలో 534 దరఖాస్తులను విచారించామని నర్సీపట్నం తహశీల్దార్ జి.సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఓటర్లంతా వారి స్వగ్రామాల్లోనే స్థిరనివాసం ఉన్నట్టుగా సిబ్బంది పరిశీలనలో తేలిందన్నారు.

దీంతో ఓటు తొలగింపునకు వచ్చిన దరఖాస్తులను తిరస్కరించామన్నారు.

రక్షణ మంత్రిత్వ శాఖ

నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం

(టెలిఫోన్: 0891 2816350, 6366 ఫ్యాక్స్: 0891 2816688)

**ఇ-టెండరు ప్రకటన**

కోటింగ్ నెం. **ఆర్‌పివైపి/ఆర్‌టిసి/18-19/214**

1. ఎన్‌డి(వి) వద్ద ల్యాబ్ విభాగము కొరకు ఎఫ్ఎఫ్‌టి అనలైజర్ సమకూర్చుకై ఇ-ప్రొక్యూర్‌మెంటు ద్వారా డిజిటల్‌గా సీలు చేసిన టెండర్లు కోరుచున్నారు.

2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు: www.defproc.gov.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ధరావత్తు జమ క్రింద **రూ. 87,300/-**లకై ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన డిమాండ్ డ్రాఫ్టును ఆఫ్‌లైను డాక్యుమెంటుతో జతచేసి పంపవలెను.

3. ఆఫ్‌లైను సీలు చేసిన టెండర్లు **"ఎమ్‌వైపి"** అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయ్‌నగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా ఈ కార్యాలయానికి 23 మార్చి 19 (1830 గం.లు) లోపు చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.

**davp 10702/11/0232/1819** **డిజిఎమ్ (ఆర్‌పి)**

విజయభాను

సంపాదకీయం

## ధైర్యానికి 'అభినందన'లు

దేశరక్షణలో వీరోచిత పోరాటం జరిపే క్రమంలో పాకిస్థాన్ భూభాగంలోకి చొచ్చుకుపోయి వారికి బందీగా చిక్కిపోయిన వాయుసేన వింగ్ కమాండర్ అభినందన్ వర్ధమాన్ క్షేమంగా తిరిగి రావడం హర్షణీయం. శిక్షణ సందర్భంగానే ఇటువంటి ప్రమాదకర పరిస్థితుల్లో వ్యవహరించవలసిన మనోధైర్యాన్ని నూరిపోస్తారని చెబుతుంటారు. అయినప్పటికీ, ఒకసారి శత్రువులకు బందీగా చిక్కిన తరువాత నిబ్బరంగా ఉండటానికి ఎంతో మనోధైర్యం అవసరం. శత్రువులు చిత్రహింసలు పెడుతున్నప్పుడు మరణమే సుఖమన్న భావన కలుగుతుందని యుద్ధఖైదీలు చెబుతుంటారు. అంతటి విపత్కర పరిస్థితుల్లో అభినందన్ ప్రదర్శించిన ధైర్యం ప్రశంసనీయమైనది. సాధారణంగా తమ కుటుంబసభ్యుల మానసిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని యుద్ధ ఖైదీలు తాము అనుభవించిన బాధలు వెల్లడించరు. అభినందన్ స్వల్ప కాలం మాత్రమే పాకిస్థాన్‌లో ఉన్నారు. యుద్ధం ముంచుకొస్తున్న సూచనల మధ్య పాకిస్థాన్ సుహృద్భావం ప్రదర్శించాలనే భావనతో ఉన్నది. అయినప్పటికీ అభినందన్ పట్ల పాకిస్థాన్ ఎట్లా వ్యవహరించిందనేది ఆయన నోరు విప్పితే స్థూలంగా ఒక అవగాహన ఏర్పడుతుంది. అభినందన్ శత్రువుల దగ్గర ఉన్నంత కాలం ఆయన కుటుంబం అనుభవించిన బాధ వర్ణనాతీతమైనది. దేశమంతా ఆయన కోసం ప్రార్థించింది. అంతర్జాతీయ ఒత్తిడి కావచ్చు, యుద్ధాన్ని నివారించాలనే కోరిక కావచ్చు, ఇంకేదైనా వ్యూహమే కావచ్చు, అభినందన్‌ను పాకిస్థాన్ క్షేమంగా అప్పగించింది. యుద్ధమైనా, శాంతి అయినా ఇరుపక్షాలు కోరుకోవాలె. ఇమ్రాన్ ఖాన్ తాము శాంతిని కోరుకుంటున్నామని పదేపదే అంటున్నారు. ఆయన నిజంగా శాంతిని కోరుతున్నట్టయితే, అందుకు తగిన చర్యలు తీసుకోవాలె. భారత్ కూడా ఈ అవకాశాన్ని శాంతి సాధనకు అనుకూలంగా మార్చుకోవచ్చునా అనేది ఆలోచించాలె. అభినందన్ అప్పగింత నిజంగా ఇరుదేశాల మధ్య శాంతి సామరస్యాలకు దారి తీస్తుందని ఆశిద్దాం. అభినందన్ విడుదల మూలంగా దేశం కొంత ఉల్లాసంగా ఊపిరి పీల్చుకుంటున్నది. కానీ అసలు సమస్య ఇంకా మిగిలే ఉన్నది. పుల్వామా దుర్ఘటన నేపథ్యంలో మోదీ ప్రభు త్వం పాకిస్థాన్‌కు బుద్ధి చెప్పాలని భావించి సర్జికల్ స్ట్రయిక్ జరిపింది. ఆ తరువాత పాకిస్థాన్ మన దేశ సైనిక స్థావరాలు, ఆయుధ గిడ్డంగి లక్ష్యంగా దాడులకు ప్రయత్నించింది. పాక్ వైమానిక దాడులను తిప్పికొట్టే క్రమంలో అభినందన్ శత్రు గడ్డపై పడిపోవడం, విడుదల కావడమూ జరిగాయి. అభినందన్ విడుదల వల్ల వెల్లువెత్తిన హర్షాతిరేకం ఒకటి రెండు రోజులలో సద్దుమణుగుతుంది. ఆ తరువాత అసలు సమస్యలు పైకి తేలుతాయి. ప్రజలు భావోద్వేగాలకు గురికావడం వేరు. కానీ ప్రభుత్వాలు నిశ్చిత వ్యూహంతో వ్యవహరించాలె. సర్జికల్ స్ట్రయిక్ ఫలితాలను బేరీజు వేసుకోవడం అవసరం. పాకిస్థాన్‌పై ఒత్తిడి తేగలుగుతున్నామా, విదేశాల వైఖరి ఎట్లా ఉన్నది మొదలైనవన్నీ సమీక్షించుకొని తదుపరి వ్యూహాలను రూపొందించుకోవడం విధానకర్తల బాధ్యత. ఉగ్రవాద సమస్య ప్రపంచవ్యాప్తమైనది. దీనిని ఎదుర్కొనడానికి ప్రపంచదేశాలను కూడగట్టడం అవసరం. కశ్మీర్ సమస్య పొరుగు దేశానికి బలాన్నిస్తున్నది. ఈ సమస్య దశాబ్దాలుగా రగులుతున్నది. ఇది మన రాజనీతికి అగ్నిపరీక్ష. భారత పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు యుద్ధంగా మారవచ్చుననే ఆందోళన కలుగుతున్నది. ఇటువంటి సందర్భంలోనే రాజకీయ నాయకులు సంయమనంతో వ్యవహరించడం అవసరం. ఈ సందర్భంగా అధికార ప్రతిపక్షాల వ్యవహారసరళి గమనార్హమైనది. దాదాపు 21 ప్రతిపక్షాలు సమావేశమై సైనిక దళాల త్యాగాలను అధికార పార్టీ రాజకీయంగా మలుచుకోవడం పట్ల అభ్యంతరం తెలిపాయి. ఒకవైపు యుద్ధ పరిస్థితులు నెలకొని ఉంటే ప్రధాని రాజకీయ ప్రసంగాలు చేస్తున్న తీరు పట్ల కూడా అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. మరోవైపు కొన్ని రాజకీయ పక్షాలు తనమీద ద్వేషంతో దేశాన్ని కూడా ద్వేషిస్తున్నాయని మోదీ ఆరోపించారు. దేశమంతా సైనిక దళాలకు మద్దతు ఇస్తుంటే ప్రతిపక్షాలు సైనిక దళాలను అనుమానిస్తున్నాయని కూడా ఆయన వ్యాఖ్యానించారు. ఇప్పుడున్న ఉద్రిక్త పరిస్థితుల్లో రాజకీయ పక్షాల నుంచి ఇటువంటి ఆరోపణలు, ప్రత్యారోపణలు రావడం బాధాకరం. లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న దశలో నాయకు లు రాజకీయ ప్రయోజనాలను ఆశించడం సాధారణ విషయమే. కానీ దేశభక్తి కూడా రాజకీ య సరుకుగా మారడం దేశానికి ప్రమాదకరం. అధికార ప్రతిపక్షాలలో ఎవరి దేశభక్తినైనా శంకించే సంప్రదాయం మంచిది కాదు. స్వాతంత్ర్యం ప్రభవించిన దశలోనే దేశ విభజన ఒక పెద్ద విషాదాన్ని తెచ్చిపెట్టింది. కార్గిల్ ఘర్షణకు ముందే పాకిస్థాన్‌తో మూడు యుద్ధాలను చవి చేసింది.



యూత్ హాస్టల్‌లో నిర్వహించిన మూడు రోజుల పాటు జరిగిన శిక్షణా శిబిరంలో పాల్గొన్న కేంద్ర వైస్ చైర్మన్ ఎస్. విష్ణువర్ధన్ రెడ్డి, కోఆర్డినేటర్ జి. చందన, ప్రసాద్ ఈ శిబిరంలో వ్యక్తిత్వ వికాసం, రక్తదాన ఆవశ్యకత తదితర అంశాలపై ప్రతినిధులు ప్రసంగించారు.
శిక్షణా ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న యువకులు, తదితరులు

# టీడీపీ ప్రభుత్వంపై బీజేపీ నాయకుల ఫిర్యాదు



అన్నవరం : తూ.గో.జిల్లా బిజేపి శంఖవరం మండలశాఖ అద్వర్యంలో అన్నవరం పోలీసు స్టేషన్లో పిర్యాదు చేసారు వివరాల్లోకి వేలితే ఏదో విధంగా రాబోయే ఎన్నికలలో అధికారంలోకి రావాలని అధికార టీడీపీ పార్టీ అనేక విధాలుగా దుస్ప్రయత్నలు చేస్తోందని ,దానిలో భాగంగా రాష్ట్ర ఐటి శాఖా మాత్యులు శ్రీ లోకేష్ మరియు టీడీపీ కార్యకర్తలు సేవ మిత్ర అనే మొబైల్ ఆప్ కు ఆధార్ యాక్ట్ సెక్షన్ 38 మరియు ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ యాక్ట్ సెక్షన్ 72 భిన్నంగా ఆంధ్రప్రదేశ్ లోని వ్యక్తుల గోప్యంగా ఉంచవలసిన ఆధార్ కార్డు వివరాలు బ్యాంకు ఖాతాల వివరాలు టీడీపీ పార్టీ అక్రమ మార్గాలలో రాబోయే ఎన్నికల్లో లబ్ది పొందటానికి ఓటర్లను ప్రలోభ పెట్టడానికి వాడుకుంటున్నారు అని సర్వే ల ముసుగులో సగటు మనిషి యొక్క కులము, బ్యాంకు అకౌంట్ ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల లేక ఇతర పార్టీ మద్దతుదారుల అనే విషయం చాల సునాయాసంగా తెలుసుకుని , ఓటర్ లిస్ట్ లనుండి వాళ్ళ వ్యతిరేకుల పేర్లను తొలగిస్తున్నారని. టీడీపీ పార్టీ అధికారాన్ని అడ్డుపెట్టుకుని సామాన్య ప్రజలకు సంబంధించిన ఆధార్ తాలూకా సమాచారాన్నీ లిక్ చేయడమే కాకుండా,అనధికారంగా వాడుకుంటు న్నారని.

ప్రజల ప్రాధమిక హక్కు అయిన రైట్ టు ప్రైవసీ ని టీడీపీ పార్టీ ఉల్లంఘించకుండా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. ఈ కర్యక్రమంలో కాకినాడ పార్లమేంటరి మీడియా కో కన్వీనర్.శంఖవరం మండల ప్రదానకార్యదర్శి పడాల నాగు.యువమోర్చా రాష్టకార్యవర్గ సబ్యులు అద్దట్ర వేంకన్నదోర. మండల ద్యక్షుడు వరహాల బాబు. అద్దట్ర శ్రీరాం. కంట్రపర్తి వేంకటరమణ. తదితరులు పాల్గోన్నారు.

# మీడియా ప్రతినిధులపై దాడికి నిరసనగా నిరసనలు ఫిర్యాదు



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం అన్నవరం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు కాకినాడ లో మంగళవారం మధ్యాహ్నం విధినిర్వాహణలో ఉన్న మీడియా ప్రతినిధులు పై పోలీసులు లాఠీచార్జి చెయ్యడాన్ని నిరసిస్తూ నల్ల బ్యాజ్ లు ధరించి మెయిన్ రోడ్ మీదుగా ర్యాలీ నిర్వహించారు.జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా వ్యవహార శైలిని నిరసిస్తూ కలెక్టర్ వైకిరి నశించాలి, మీడియా పై పోలీసుల దాడి అరికట్టాలి అంటు నినాదాలు చేశారు.

అనంతరం ర్యాలీ పోలీస్ స్టేషన్ ఎదుట కాకినాడ మీడియా ప్రతినిధుల పై దాడి , లాఠీచార్జి చెయ్యడాన్ని ఖండిస్తూ అన్నవరం ఎస్సై రావూరి.మురళీమోహన్ , ట్రైనింగ్ ఎస్సై తోట సునితలకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బి.వి.కృష్ణ ,సత్తి బాలక్రిష్ణ మూర్తి , బాలువు మల్లేశ్వరరావు ,బండారు రామ కుమార్ , కొల్లు బాబురావు ,మామిడడా లోకేష్ , యాళ్ల శివ కుమార్ ,ఎం.ఎస్.రుషి ,తోలుమ్ సతీష్ కుమార్ లతో పాటు 30మంది విలేకర్లు పాల్గొన్నారు.

# అందరి చూపు జనసేన వైపు.. : గవిరెడ్డి సన్యాసినాయుడు

చీడికాడ : జనసేన పార్టీ గుర్తు గాజుగ్లాసు ప్రజలలోకి తీసుకొని వెళ్లాలని ప్రతి గ్రామంలోను జనసేన జెండా ఎగురవేసేందుకు జన సైనికులు పట్టుదలతో పని చేయాలని మాడుగుల నియోజకవర్గ జనసేన నాయకులు గవిరెడ్డి సన్యాసినాయుడు అన్నారు. అందరి చూపు జనసేన వైపే ఉందని, జనసేన అధినేత పవన్ కల్యాణ్ సిద్ధాంతాలు మెచ్చి చాలా మంది యువకులు పార్టీలోకి వస్తున్నారని చెప్పారు. 14వతేదీన మాడుగుల బస్టాండ్ ఆవరణలో జనసేన పార్టీ జెండా ఎగురవేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కసిరెడ్డి అప్పలనాయుడు, గేదెల జగన్నాథం, జి.రాంబాబు, పీఎంఎన్.రమణ, రాంబాబు, రౌతు ప్రసాద్, చల్లా ఆనంద్, సిహెచ్.మధు, గౌరీపట్టపు మహేష్, రాజేష్, దయాయాదవ్, ఉగ్గిన ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానికులకే టిక్కెట్లు కేటాయించాలి



అనకాపల్లి : అనకాపల్లి అసెంబ్లీ, పార్లమెంటు సీటును అన్ని పార్టీలు స్థానికులకే కేటాయించాలని. సర్వేజనా ఐక్యవేదిక వ్యవస్థాపకులు కోరిబిల్లి పరి డిమాండ్ చేశారు. దీనిపై నెహ్రూచౌక్ జంక్షన్‌లో గురువారం దీక్ష చేపట్టడం జరుగుతుందన్నారు.

స్థానిక ఓటర్ల మనోభావాలను పరిగణలోనికి తీసుకొని మత, కుల, జాతి వివక్షతను పక్కనపెట్టి ప్రజలకోసం స్థానిక సమస్యలపై పోరాటం చేసే స్థానికులకి సీటు కేటాయించాలన్నారు. అన్ని పార్టీవాలు ఈ దీక్షకు సంఘీభావం ప్రకటిం చాలని కోరారు. గురువారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు దీక్ష జరుగుతుం దన్నారు.

స్థానికలే ముద్దు- పరాయివారు వద్దు అనే నినాదంపై జరిగే నిరశన దీక్షకు ప్రజలు సహకరించాలన్నారు. ఎటు వంటి పార్టీ కండు వాలు, జెండాలు తీసుకు రావద్దన్నారు.

## రుణమాఫీ చేయలేదు కానీ...

# ఓట్ల మాఫీ చేస్తారా?



విశాఖపట్నం : రాష్ట్రంలో రుణమాఫీ జరగలేదని, ఓట్ల మాఫీ మాత్రం పుష్కలంగా జరిగిందని బీజేపీ ఎమ్మెల్సీ మాధవ్ ఎద్దేవా చేశారు. అప్పుఘర్ రోడ్డులో గల బీజేపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓట్లను తొలగిస్తే గెలవవచ్చని నెపంతో టీడీపీ ప్రపంచంలోనే పెద్ద డేటా చోరీకి పాల్పడిందని ఆయన విమర్శించారు. ఏపీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే ఐటీ గ్రిడ్ సీఈవోను తెలంగాణకు అప్పగించాలని అన్నారు. సీఎం చంద్రబాబునాయుడు దిగుజారుడు తనానికి పాల్పడుతున్నారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు వివేకం కోల్పోయి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని మాధవ్ మండిపడ్డారు. ప్రజల వ్యక్తిగత జీవితాలలో చెలగాటం ఆడటం మంచిది కాదన్నారు. డాష్‌బోర్డును తన వ్యక్తిగత రాజకీయ లబ్ధి కోసం వినియోగించుకోవడం దుర్మార్గమన్నారు.

## సామాజిక బాధ్యతతో యువత రాజకీయాలలోకి రావాలి

### యూత్ పార్లమెంట్‌లో గీతం అధ్యక్షుడు శ్రీభరత్



వ్యక్తిగత లబ్ధి కోసం కాకుండా సామాజిక బాధ్యతతో యువత రాజకీయాలలోకి రావాలని చట్ట సభల విలువను పెంచాలని గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ పేర్కొన్నారు.గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో బుధవారం జరిగిన యూత్ పార్లమెంట్‌ను ఆయన ముఖ్య అతిధిగా హజరై ప్రారంభించారు.

యువతలో నాయకత్వ లక్షణాలతో పాటు సమాజంలో జరుగుతున్న సంఘనలు.ప్రజల అవసరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళగలిగిన చొరవ అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు.

ఆర్థికంగా వెనకబడిన తరగతుల వారికి రిజర్వేషన్లు వర్తింపు చేస్తూ కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రకటనపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఈ ప్రకటన వెలువడటం, రిజరేషన్ల అమలులో స్పష్టత ఇవ్వకపోవడం గమనించాలన్నారు. ఆర్థికంగా, సామాజకంగా అసమానతలు కొనసాగినంత కాలం భిన్న రూపాలలో రిజర్వేషన్లను అమలు చేయాల్సిందేనని పేర్కొన్నారు.

జనాకర్షక పథకాలను ప్రకటించే ముందు రాజకీయ పార్టీలు దీర్ఘకాలికంగా కొనసాగించగలమో లేదా అనేది పరిశీలించాలని లేని పక్షంలో ఒక సారి ప్రభుత్వ పథకాలు ప్రారంభం అయ్యాక వెనుకకు తీసుకోవడం కష్టమన్నారు. ఫీజు రీంబర్స్‌మెంట్ పథకాలను ఉపయోగించుకునే యువత భాద్యతతో వ్యవహరించాలని లేని పక్షంలో కోట్లాది రూపాయుల ప్రజాధనాన్ని వృధా చేసినవారవుతారని పేర్కొన్నారు.

ఎన్నికల సమయంలో సాషల్ మిడియా ద్వారా పార్టీలు ప్రత్యర్థులపై ట్రాలింగ్ చేయడం సరిఅయినది కాదని యువత ఈ తరహ సామాజిక మాద్యమాల నేపద్యా న్ని అర్థం చేసుకోవాలని సూచించారు.

యువగళం సంస్థ వ్యవస్థాపకుడు కిలారు నాగ శ్రవణ్ సంధాన కర్తగా మాట్లాడుతూ అభిమాన రాజకీయ నాయకుడి తరపున బైకు ర్యాలీలు చేయడం, సామాజిక మాద్యమాలలో అభిమానాన్ని ప్రకటించడం రాజకీయాలలోకి రాదన్నారు.

యువతరం దేశంలో జరిగే విషయాలపై విశ్లేషనాత్మకంగా ఆలోచిస్తూ బహిరంగ వేదికలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ ప్రజలను చైతన్య పరిచాలన్నారు. శ్రీభరత్ వంటి చదువుకున్న యువత రాజకీయాలలో విలువలను ప్రతిష్ఠించాలన్నారు.

# బడుగు వర్గాలకు రాజకీయ అవకాశం కల్పించిన ఏకైక పార్టీ టీడీపీ

## - అన్ని కులాల మధ్య ఐక్యత ఉండాలి - టీడీపీ యువనేత శ్రీభరత్



విశాఖపట్నం : వెనుకబడిన వర్గాల ప్రజలకు అండగా నిలబడటంతో పాటు వారికి రాజకీయ అవకాశాలు కల్పించిన ఏకైక పార్టి తెలుగుదేశమే అని టిడిపి యువనేత శ్రీభరత్ వ్యాఖ్యానించారు.. విశాఖ తెలుగుదేశం పార్టి కార్యాలయంలో ఎమ్మెల్సిగా ఎన్నికైన దువ్వారపు రామారావు అభినందన సభకు ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. బిసి కులలాల్లో వెనుకబడిన వర్గాల వారి కోసం కార్పోరేషన్లు ఏర్పాటు చేయడం ద్వారా మరిన్ని అవకాశాలను ముఖ్యమంత్రి చంద్రబాబు కల్పించారన్నారు. కార్పోరేషన్ల ఏర్పాటుతో వెనుకబడిన కులాల ప్రజలు మరింత లబ్దిపోంది అవకాశాలను అందిపుచ్చుకుంటారని అశాభావం వ్యక్తం చేసారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సి దువ్వారపు రామారావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టిలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది అనడంతో విశాఖ జిల్లాలో ఎమ్మెల్సిలుగా ఎన్నికైన వారే ఉదాహారణగా చెప్పుకోచ్చారు.. వెనుకబడిన వర్గాల అభివృద్దికి కృషి చేస్తానని ఈసందర్భంగా ఆయన తెలిపారు.. వెనుకబడిన కులాలకు రాజకీయ ప్రాదాన్యత కల్పించి ఎమ్మెల్సిగా నియమించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో పలువురు బిసి సంఘం నేతలు పాల్గోని దువ్వారపు రామారావును సన్మానించారు..

**అన్ని కులాల మధ్య ఐక్యత ఉండాలి**

సమాజంలో అన్ని కులాల మధ్య ఐఖ్యత ఉండాలని టిడిపి యువనేత శ్రీభరత్ తెలిపారు.. విశాఖ ఆశీల్ మెట్టలోని తన కార్యాలయంలో యాదవ ఐక్య వేదిక సమావేశంలో పాల్గోన్న ఆయన అన్ని వర్గాల సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించగలిగే నాయుకులు ప్రస్తుతం ఉన్న సమాజానికి అవసరం అని తెలిపారు.. అమెరికాలో చదువుకుంటున్న సమయంలో అక్కడి తెలుగువారి ద్వారా తనకు కులం గురించి తెలిసిందన్న ఆయన అప్పటి వరకు తన కులం ఎమిటో కూడా తెలియలేదన్నారు. అన్ని కులాల ప్రజలు అందరిని కలుపుకుని సమాజ హితం కోసం పనిచేసినప్పడే అందరు అభివృద్ధి పథంలో పయనించగలుగుతామన్నారు.. సమాజంలో ఏ కులము ఎక్కువ తక్కువ అని ఉండదని మనం చేసే మంచి పనులే మనకు గుర్తింపును తీసుకువస్తాయన్నారు. మన కంటే చిన్నవైన సింగపూర్ ఇజ్రాయిల్ దేశాలు ప్రజల ఐక్యత వల్లే అందరి కంటే ఎక్కువ అభివృద్దిని సాదించగలిగాయని ఈసందర్భంగా తెలిపారు, సమాజం పార్టి కోసం పనిచేసిన కార్యకర్తలను గుర్తించాల్సిన భాద్యత నాయకత్వంపై ఉందన్న భరత్, తాను ప్రతి కార్యకర్త వెన్నంటి నిలబడి వారి అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. యువత రాజకీయాల్లోకి రావాలనే ఉద్దేశంతో ప్రజల మద్యే తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, విశాఖ అభివృద్ధికి అవసరమైన విషయాలపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు తెలిపారు.

పార్టి నాయకత్వం ఆదేశిస్తే పోటి చేస్తానని కార్యకర్తలకు తెలిపిన భరత్ 5 కోట్ల మంది ప్రజల భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకుని రాష్టంలో అభివృద్ది సంక్షేమ కార్యక్రమాలు కోనసాగేలా ప్రతి ఒక్కరు ముఖ్యమంత్రి చంద్రబాబుకు అండగా నిలవాని కోరారు.. ఈకార్యక్రమంలో యాదవ ఐక్యవేదిన అద్యక్షులు ఆల్సి అప్పలనారాయణ సభ్యులు కోరాడ రామచంద్రరావు, ఈగల సన్యాసిరావు, సీరం వాసు నమ్మి సన్యాసిరావు, నరవపైడిరాజు, అక్కిరెడ్డి జగదీష్, తదితరులు పాల్గోన్నారు.



Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 Minimum 7 days విజయభాను క్లాసిఫైడ్స్ సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

## దారకొండ పంచాయితీలో ఉన్న 7 గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలి

విశాఖపట్నం : విశాఖపట్నం జిల్లా జి.కె.వీధి మండలం ఎ.దారకొండ పంచాయితీ చిలకవీధి, నల్లముక్క, గాజుపాకలు, దుర్గం, కాకిలగెడ్డ, ఏనుగొంది, రొయ్యలగెడ్డ గ్రామాలకు స్వాతంత్ర్యం వచ్చి 70ఏళ్ళు అవుతున్నా నేటికీ కరెంట్ లేక కటికచీకటిలో కిరోసిన్ దీపాలతో బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నారు. ఏ చిన్న ఆరోగ్య సమస్య, ఇతర సమస్యలు వున్నా రాత్రిపూట బయటకి వచ్చే పరిస్థితిలేదు. గతంలో జి.కె.వీధి మండలంలో వున్న 7 పంచాయితీలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని పెద్దఎత్తున ఆందోళన నిర్వహిస్తే ఎ.దారకొండ పంచాయితీ గొల్లపల్లి, పెద్దంపల్లి, తడకపల్లి గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించారు. అది కూడా పెద్దంపల్లి, తడకపల్లి గ్రామాల్లో ఒక వీధికి వేసి మరొక వీధికి వెయ్యలేదు. సోలార్ విద్యుత్ అందించాలని ఏర్పాటు చేసిన సోలార్ కూడా 6సంవత్సరాల నుండి పనిచేయడంలేదు. ఈ విషయంపై అనేక మార్లు విన్నవించినా పట్టించుకోవడంలేదు. సోలార్ ఏర్పాటు చేసిన కంపెనీలు మందలించిన సందర్భాలు లేకపోవడంతో వారి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో సోలార్ వ్యవస్థ అంత ఉపయోగంఉండ దని సోలార్ నిపుణులు తెలియజేస్తున్నారు. విద్యుత్ టారిఫ్‌లపై జరి గిన ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా కూడా ఇదే విషయంపై ఫిర్యాదు చేసినా ఇప్పటికే చర్యలు తీసుకోలేదు. ఈ పంచాయితీ సీలేరు విద్యుత్ ప్రాజెక్టుకు కేవలం 35 కిలో మీటర్ల దూరంలోనే వున్నా వీరికి విద్యుత్ సౌకర్యం లేకపోవడం విచారకరం. కావున తమరు వెంటనే జోక్యం చేసుకొని ఎ.దారకొండ పంచాయితీలో వున్న అన్ని గ్రామాలకు శాశ్వత కరెంట్ స్థంబాలు వేయాలి. సీలేరు ప్రాజెక్టు ద్వారా 24 గంటలు కరెంట్ సదుపాయం అందేలా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కార్యదర్శి కె.లోకనాథం తదితరులు కోరుతున్నారు.

## అప్పన్న హుండీ లెక్కింపు 85 లక్షల 55 వేల ఆదాయం



సింహాచలం : శ్రీ వరాహ లక్ష్మి నరసింహ స్వామి వారి హుండీల లెక్కింపు సింహగిరిపై బుధవారంనాడు దేవస్థానం అధికారులు నిర్వహించారు . భక్తులు స్వామివారికి గత ఇరవై ఒక్క రోజులకు సమర్పించిన నగదు 85 లక్షల 55వేల 702 రూపాయలుకాగా బంగారం 0. 113.500 గ్రాములు,వెండి 6 .100 .000 కేజీలు , యూఎస్ఏ డాలర్స్ 130 , కెనడా20 డాలర్స్ , బ్యాంక్ ఆఫ్ మలేషియా 5ఆర్ ఎం యూఏఈ 120 దిరామ్స్ , శ్రీలంక 20 ,సింగపూర్ 10 డాలర్లు భక్తులు సమర్పించారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమం దేవస్థానం అధికారుల పర్యవేక్షణలో జరిగినది ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో లు సూపర్నెంట్ లు ఇతర సిబ్బంది వివిద సేవా సంస్థల వాలంటీర్స్ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వైయస్ఆర్‌సీపీలోకి బొడ్డు?



పెద్దాపురం : ప్రముఖ తెలుగు దేశం నేత దివంగత యన్‌టిఆర్ స్థాపించిన నాటి నుండి పార్టీకి పూర్తి సేవలు అందించిన నేతగా ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా ప్రణాళికా బోర్డు ఉపాధ్యక్షుడిగా టీడీపీ పార్టీలో నేటివరకు కొన సాగిన బొడ్డు భాస్కర రామారావు త్వరలో వైయస్ఆర్‌సీపీలోకి ఒకటి, రెండురోజులలో చేరనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ప్రస్తుతం పెద్దాపురం పట్టణంలో ఈ వార్త సంచలనంగా మారి, విస్తృత ప్రచారం కావడంతో సర్వత్ర చర్చనీయాంశం అయింది. దీనివలన అతి త్వరలో రానున్న సాధారణ ఎన్నికలలో పెద్దాపురం నియోజకవర్గం ఎన్నిక అత్యంత కీలకం కావడమే కాకుండా రాష్ట్రంలోనే సంచలనం సృష్టించవచ్చునని ప్రజలు భావిస్తున్నారు.

## ఉప ఎన్నికకు మూడు నామినేషన్ల ఆమోదం!

### రిటర్నింగ్ అధికారి జి.సృజన



విశాఖపట్నం : స్థానిక సంస్థల నియోజక వర్గం (లోకల్ అథారిటిస్) ఉప ఎన్నికకు మూడు నామినేషన్లను ఆమోదించినట్లు రిటర్నింగ్ అధికారి జి.సృజన తెలిపారు. బుధవారం అభ్యర్థులు, వారి ఏజెంట్ల సమక్షంలో దాఖలైన 5 సెట్ల నామినేషన్లను పరిశీలించారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బుద్దా నాగ జగదీశ్వరరావు, ఇండిపెండెంట్ అభ్యర్థులు అజయ్. ఏ.ఎన్.సుకవాసి, వి.వెంకటలక్ష్మి నామినేషన్లకు ఆమోదం తెలిపారు.

## జోన్-ఎ అంతర్ కళాశాల క్రికెట్ పోటీల్లో విజేతగా రఘు ఇంజినీరింగ్ కళాశాల జట్టు



భీమునిపట్నం : భీమిలి మండలం దాకమర్రి లో వున్న రఘు ఇంజినీరింగ్ కళాశాల లో 8వ జే.ఎన్,టి యు, అంతర్ కళాశాల క్రికెట్ పోటిలు జరిగాయి. ఇందులో జే.ఎన్,టి యు, అనుబంద కళాశాల నుంచి సుమారు 32 జట్లు పాల్గొన్నాయి. ఈ పోటీలు గత నెల 26 నుండి మార్చి 5 వరకు రఘు ఇంజినేరింగ్ కళాశాలలో మైదానం లో జరిగాయి.ఈ పోటిలు నాకౌట్ పద్దతి లో జరిగాయి.ఈ పోటీలను రఘు ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ మరియు రఘు విద్యాసంస్థలు సంయుక్తంగా నిర్వహించాయి.ఈ టోర్నమెంట్ లో రఘు ఇంజినీరింగ్ కాలేజ్ విన్నర్స్ గా ,ఆదిత్యా ఇంజినీరింగ్ కాలేజ్ టెక్కలి రన్నర్స్ గా నిలిచాయి.ఇందులో రఘు ఇంజి నేరింగ్ కళాశాల విద్యార్థి డి,దినేష్ సాయి పవన్ మెన్ అఫ్ ది సిరిస్ గాను ,బెస్ట్ ఆల్ రౌండర్ గా సంపత్ శ్రీకర్ లు నిలిచారు.రఘు ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ రఘు కలిదిండి ఫిజికల్ డైరెక్టర్ మరియు సిబ్బంది విద్యార్థులను అబినందించారు.

## నేటినుంచి వెంకన్న కల్యాణ మహోత్సవాలు

యానాం : అతిపురాతన చరిత్ర కలిగిన శ్రీ భూసమేత శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు శ్రీ వేంకటేశ్వర దేవస్థాన ఆలయ కమిటీ చైర్మన్ కాపగంటి ఉమాశంకర్ తెలిపారు.

ఈ నెల 7 నుండి ఈ ఉత్సవాలు ప్రారంభమవుతాయని అన్నారు. 7న సర్పవాహనం, 8న శేష వాహనం, 9, 10న పుష్ప వాహనం, 11న అశ్వ వాహనం, 12న సూర్యవాహనం, 13న గజ వాహనం, 14న పంచముఖ ఆంజనేయ వాహనం, 15న సింహ వాహనం, 16న హంస వాహనం, 17న గరుడ వాహనం, 18న వేంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం, 19న పొన్న వాహనం, 20న రథయాత్ర, 21న చక్రతీర్థం, తెప్పోత్సవం, 22 నుంచి 24 వరకు శ్రీ పుష్పయాగం, 25న పవళింపు సేవ, 26 నుండ 30 వరకు కొటాయిఉత్సవం వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

ఈ ఉత్సవాలలో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కాగలరని కోరుతున్నారు.

## 8వ వార్డులో ఈవీఎంలపై అవగాహన

నర్సీపట్నం : నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధి లోని 8వ వార్డు రామారావుపేట రామాలయం వద్ద బుధవారం ఈవీఎం, వివిప్యాడ్‌లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సెక్టార్ ఆఫీసర్ జికెఎస్. నాయుడు మాట్లాడుతూ రానున్న ఎన్నికల దృష్ట్యా ప్రతీ ఒక్క ఓటరు ఈవీఎంపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. దీని ద్వారా ఓటరు ఓటును ఎలా వినియోగించు కోవాలో స్పష్టంగా తెలుస్తుం దన్నారు. ఎవరికి ఓటు వేశామో తెలుసుకోవడానికి వెసులబాటు కల్పించడం జరుగుతుందన్నారు. కావున వివి ప్యాడ్‌లపై అవగాహన చేసుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో ఈవీఎం వివి ప్యాడ్ శిక్షణ అధికారి, విశాఖపట్నం పాలిటెక్నిక్ సీనియర్ లెక్చలర్ విజయ కుమారి, అంగన్వాడీ కార్యకర్త ఎస్‌కె.పర్వీన్, ఆశ కార్యకర్త లక్ష్మి, ఓటర్లు పాల్గొన్నారు.




8వ వార్డులో ఈవీఎంలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## అగ్రిగోల్డ్ బాధితులు అసౌకర్యానికి, ఆందోళనకు గురి కావద్దు

### - జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్



విజయనగరం జిల్లా కోర్టు ప్రాంగణంలో అగ్రిగోల్డ్ బాధితుల వివరాలు సేకరించే ప్రక్రియను జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ ,జిల్లా న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్ బుధవారం పర్యవేక్షించారు. అగ్రిగోల్డ్‌లో రూ॥ 10వేలు కంటే తక్కువ డిపాజిట్ చేసిన బాధితుల నుండి పూర్తిగా వివరాలును సేకరించే వరకు బాధితులు నుండి బాండ్లును స్వీకరించే ప్రక్రియను కొనసాగిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. కావున,బాధితులు ఎవ్వరూ ఆందోళనకు గురికావద్దన్నారు. రోజుకు 1000మంది వరకు మాత్రమే బాధితుల నుండి వివరాలు సేకరించి, కంప్యూటర్లులో నిక్షిప్తం చేసే అవకాశం ఉందన్నారు. కానీ ప్రతీ రోజు 5వేలు నుండి 6వేలు వరకు బాధితులు వస్తున్న కారణంగాను, రూ॥ 10వేలు కంటే ఎక్కువ డిపాజిట్ చేసిన వారు వస్తున్న కార ణంగా ఇబ్బందులు తలెత్తున్నాయన్నారు. ఎక్కువగా వచ్చే బాధితులకు ఎటువంటి అసౌకర్యం, ఇబ్బం దులు కలగకుండా చేసేందుకుగాను న్యాయాధి కారుల ఆదేశాల మేరకు టోకెన్లును పంపిణీ చేస్తున్నా మన్నారు. అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేసే ప్రక్రియ హైకోర్టు పరిధిలో ఉన్నందున ఎవ్వరూ ఆందోళనకు గురికావద్దన్నారు. జిల్లా న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్ గారు ప్రత్యేక శ్రద్ధతో ఈ ప్రక్రియను ప్రతీ దినం సమీక్షిస్తున్నారన్నారు. 1000 కంటే అదనంగా బాండ్లను స్వీకరించేందుకు మరిన్ని చర్యలు చేపడుతున్నామని, ఇందుకు అదనంగా సిబ్బందిని కూడా నియమిస్తున్నామన్నారు. రూ॥ 10వేలు కంటే ఎక్కువ డిపాజిట్ చేసిన అగ్రిగోల్డ్ బాధితులెవ్వరూ జిల్లా కోర్టు ప్రాంగణానికి రావద్దని, టోకెన్లు పొందిన బాధితులు కూడా వారికి సూచించిన తేదీన మాత్రమే రావాలన్నారు. బాధితులు పోలీసుల సూచనలు పాటించాలని, న్యాయాధికారులు, సిబ్బందికి, బార్ అసోసియేషన్ వారికి సహకరించాలని ఆయన కోరారు. న్యాయ వ్యవస్థపై ప్రతీ ఒక్కరూ నమ్మకం ఉంచాలని, అనవసరంగా కోర్టు ప్రాంగణంలో నిరీక్షించి తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోవద్దని, ధర్నాలకు, ఆందోళనకు దిగవద్దని అగ్రిగోల్డ్ బాధితలను కోరారు శృఆజథక్ష విజయనగరం 2వ పట్టణ సిఐ డి. శ్రీహరిరాజు, విజయనగరం రూరల్ సిఐ రమేష్, ఎస్ఐ ఫక్రుద్దీన్ ఉన్నారు.

## దారమఠం ఉత్సవాల ద్వారా ఆదాయం రూ.1.80లక్షలు

గొలుగొండ : మండలంలో దారమఠంలో శివరాత్రి ఉత్సవాలకు సంబంధించి రూ.1.80 లక్షలు వచ్చిందని ఎండోమెంట్ అధికారి వాసుదేవరావు తెలిపారు. దారమఠంలో హుండీలు ఆయన, అర్చకులు నాగభూషణం ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు లెక్కించారు. దర్శనం టిక్కెట్లు ద్వారా రూ.1.80 లక్షలు, హుండీల ద్వారా రూ.49800లు, తలనీలాలు, లడ్డు, సైకిళ్లు, కొబ్బరికాయలు ద్వారా రూ. 28వేలు కలిపి వచ్చినట్లుగా ఇఒ తెలిపారు.

**దస్తావేజులు పడిపోయాయి**

యానాం విక్రియానగర్‌కు చెందిన చక్కపల్లి వెంకట శారదా మాధవి, (కుమార్తె) వెంకటేశ్వర్లు కుదుడ్డు సూర్యప్రకాశరావు, (తండ్రి) మావుళ్లు నుండి దఖలు పడిన ఖాళీ నివేశన స్థలం కాకినాడ మధురానగర్, ఎస్. అచ్యుతాపురంలో గల స్థలం నెం. 1870/97 ఒరిజినల్ దస్తావేజులు పడిపోయాయి. ఫిబ్రవరి 26వ తేదీన యానాం పాతబస్టాండ్ నుండి విక్రయనగర్ ఇంటికి వెళుతుండగా మార్గమధ్యంలో పడిపోయాయి. ఇవి ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది చిరునామాకు తెలియగోరుచున్నాము.

చక్కపల్లి వెంకట శారదా మాధవి
(కుమార్తె) వెంకటేశ్వర్లు
డోర్ నెం. 8-1-25
విక్రయనగర్, మొదటి క్రాస్ వీధి
యానాం
సెల్ నెం: 9491446926

## భూగర్భ విద్యుత్ పనుల పరిశీలన సంతృప్తి వ్యక్తం చేసిన ప్రపంచ బ్యాంక్ బృందం



విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో విశాఖ నగరంలో జరుగుతున్న భూగర్భ విద్యుత్ కేబుల్ వ్యవస్థ పనితీరును పరిశీలించిన ప్రపంచ బ్యాంక్ ప్రతినిధుల బృందం సంతృప్తిని వ్యక్తం చేసింది. ప్రపంచ బ్యాంకు నిధులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ఏపీఈపీడీసీఎల్ ఏర్పాటు చేస్తున్న భూగర్భ విద్యుత్ కేబుల్ వ్యవస్థ పనులను పరిశీలించడానికి ప్రపంచబ్యాంకు ప్రతినిధుల బృందం బుధవారం విశాఖ నగరానికి వచ్చింది. టీమ్ టాస్క్ లీడర్ దీపక్ సింగ్ నేతృత్వంలో విచ్చేసిన ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల బృందానికి సాగర్ నగర్, లాసన్స్ బే కాలనీ, పిఠాపురం కాలనీ, పాండురంగాపురం, డాబాగార్డెన్స్ ఏరియాలలో జరుగుతున్న భూగర్భ విద్యుత్ కేబుల్ వ్యవస్థ విశేషాలను ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ విద్యుత్ పంపిణీ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి.రమేష్ ప్రసాద్ వివరించారు. ఇందులో భాగంగా భూగర్భ విద్యుత్ కేబుల్ వ్యవస్థ వినియోగిస్తున్న కేబుల్స్ ను, వాటిని అమర్చే పద్ధతులను, రింగ్ మెయిన్ యూనిట్ (ఆర్ ఎమ్యు ) బాక్సులను, ఫీడర్ పిల్లర్లను, ఇతర పరికరాల నాణ్యతను పరిశీలించారు. దీపక్ సింగ్ నాయకత్వంలో ప్రపంచ బ్యాంక్ ప్రతినిధుల బృందంలో ఆపరేషన్స్ స్పెషలిస్ట్ దీపక్ మాలిక్, ఎలక్ట్రికల్ స్పెషలిస్ట్ దాసరఫీ, ప్రొక్యూర్మెంట్ స్పెషలిస్ట్ జుర్మిల్ల, ఏపీఈపీడీసీఎల్ జిఎమ్ జి.చిరంజీవిరావు, డిఈ ఎస్. రమణమూర్తి, విజయ ఎలక్ట్రికల్స్, ఎల్ టి, జాక్సన్ కంపెనీల, ఏపీడిఎరిపి ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**IN THE HON'BLE COURT OF THE XII ADDL. DISTRICT JUDGE AT VISAKHAPATNAM**
**M.O.P.434/2018**

Between :
Bingi Chendramma Reddy & 3 others ...Petitioners
And
1. Manish Kumar Ray (Driver of the Vehicle)
2. K. Hari Krishna (Owner of the Vehicle)
3. The National Insurance Co. Ltd. ( Insurer of the Vehicle) ...Respondents

**NOTICE**

To,
**RESPONDENT No.2 :**
K. Hari Krishna, S/o. Krishnamraju,
Hindu, aged not known, but major,
R/at.D.No.58-9-26 (1), New Karasa,
NAD Kotha Road, Visakhapatnam.
( Trailer bearing No. AP04 X 1999,
Articulated trailer 2007 Model)

The notice that the above M.O.P filed by the petitioner for claiming compensation. The same stood posted to on **14-03-2019** for your appearance on that day you should attend the court in person or through Advocate at **10:30 A.M** failing which the matter will be decided in your absence.

(By Order of the Hon'ble Court)
**S.N.K. MAHANTHI,**
**O.VARALAKSHMI,** Advocates
Flat No.2, City View Apartments,
Ramnagar, Visakhapatnam-2 Cell: 9640385959

**IN THE HON'BLE COURT OF THE I ADDL. JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM.**
**O.S.684/2018**

Between:
Pampana Lakshmi ...Plaintiff
And
Sri Kona Suri Babu & another ...Defendants

**SUIT SUMMON**

To, **DEFENDANTS :**
**D-1: Sri Kona Suri Babu,** S/o. Late Appanna, Hindu, aged about 45 years, R/at. D.No. 36-46-12/2, Near Parameswari Picture Palace, Kancharapalem, Visakhapatnam-08.

**D-2: Smt. Kona Parvathi,** W/o. Suri Babu, Hindu, aged about 43 years, R/at. D.No. 36-46-12/2, Near Parameswari Picture Palace, Kancharapalem, Visakhapatnam-08.

Take notice that the above named plaintiff has instituted the above suit against both of you for a sum of **Rs.2,13,583/-** with interest and costs. Both of you are hereby summoned to appear in the above court in person or by a pleader duly instructed and able to answer to all material questions relating to the above suit on **15-03-2019 at 10:30 A.M** in default of your appearance on that day the suit will be heard and determined in your absence.

(By Order of the Hon'ble Court)
**ADAPA VENKATESWARA RAO**
Advocate,
Visakhapatnam, Cell: 9441206458

## అనారోగ్యంతో బాధపడుతున్న వారికి పితాని ఆర్థిక సహాయం

కాట్రేనికోన : మండల పరిధి దొంతికుర్రు గ్రామంలో గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న యనమదల సత్యనారయణను ముమ్మిడివరం జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పితాని బాలకృష్ణ పరామర్శించి ఐదు వేల రూపాయలను ,కొప్పిశెట్టి నాగేశ్వరి కు రెండు వేలరూపాయలును పితాని బాలకృష్ణ ఆర్థిక సహాయం అందజేశారు. వీరి కుటుంబంలో అనారోగ్యానికి గురి కావడం చాలా భాధాకరమని బాలకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో పాలెపు ధర్మరావు ,కోటిపల్లి భారతి ,మట్టపర్తి శంకరం ,మట్టపర్తి శ్రీను ,పిల్లిగోపి మరియు గ్రామస్తులు కొప్పిశెట్టి వెంకటరమణ , కొప్పిశెట్టి సాయి,యనమదల రామకృష్ణ ,యనమదల సత్యనారయణ ,కట్టా నాగరాజు ,యనమదల ఏడుకొండలు , చింతాకుల నాగేశ్వరరావు , తదితరులు పాల్గొన్నారు .

## లారీ ఢీకొనడంతో వ్యక్తి మృతి

భీమునిపట్నం : లారీ ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన భీమిలి మండల మండలం దాకమర్రి హైవేపై జరిగింది. భీమిలి పోలీసులు కథనం ప్రకారం విశాఖ పట్టణం, అక్కయ్య పాలెం కు చెందిన పింగళి రాజేశ్వర్రావు విజయ నగరం జిల్లా మోపాడలో ఉన్న ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. తన ఇంటి నుంచి ఆటో లో బయలుదేరి దాకమర్రి వద్ద దిగి రోడ్డు దాటుతుండగా విశాఖ నుంచి విజయ నగరం వెలుతున్న లారీ ఢీకొనడంతో తలకు బలమైన గాయాలయ్యాయి. కాగా క్షతగాత్రుడిని విశాఖ కెజిహెచ్ కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. భీమిలి పోలీసులు కేసు నమోధు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**ఈస్ట్ కోస్ట్ రైల్వే**
అద్దెకు వాహనము
e-Siding-WAT-02-2018, తే. 27.02.2019
₹ 3,65,013.81,
7,300/-
₹ 1,180/- 12
02.04.2019న 1330 గంటలకు
http://www.ireps.gov.in
PR-515/1/18-19

Government of India

# అసాధ్యము ఇపుడు సుసాధ్యము



### వాస్తవ రూపం దాల్చిన ఉచిత ఆరోగ్య సంరక్షణ

- ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా 50 కోట్ల మందికి ఉచిత చికిత్స
- ప్రతి కుటుంబానికీ సంవత్సరానికి రూ. 5 లక్షల్రీల చొప్పున ఆరోగ్య బీమా
- ప్రతి ప్రభుత్వ, అనుబంధ ప్రైవేటు ఆసుపత్రులలో ఆరోగ్య ప్రయోజనాలు లభ్యం

### శర వేగంగా అభివృద్ధి చెందుతున్న చిన్న నగరాలు

- ఉడాన్ పథకం ద్వారా అందరికీ అందుబాటులో విమానయానం
- ఎసి రైళ్ళలో కన్నా, విమాన ప్రయాణీకుల సంఖ్య అధికం
- వందకు పెరిగిన విమానాశ్రయాల సంఖ్య, 2014లో వీటి సంఖ్య 75

### రైతులకు ప్రాధాన్యం

- రైతులకు సాలీనా రూ. 6000 కోట్ల ఆర్థిక సహాయం.
- కనీస మద్దతు ధరను ఉత్పత్తి వ్యయం కన్నా ఒకటిన్నర రెట్లు ఎక్కువ చేస్తూ చారిత్రాత్మక నిర్ణయం
- పిఎం కృషి సించాయీ పథకం ద్వారా రైతులందరికీ మెరుగుపడిన నీటిపారుదల సౌకర్యాలు.

### మొట్ట మొదటిసారి ఆర్థిక ప్రాతిపదికన రిజర్వేషన్లు

- జనరల్ కేటగిరీకి చెందిన ప్రజలకు మున్నెన్నడూ లేని విధంగా ఆర్థిక స్థితి ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని చారిత్రాత్మక నిర్ణయం
- కళాశాలలు, విశ్వవిద్యాలయాలలో సీట్ల సంఖ్య పెంపు వల్ల యువతకు పెరగనున్న ఉపాధి అవకాశాలు

### మధ్యతరగతి అభ్యున్నతి

- ఐదు లక్షల వరకు ఆదాయం ఉన్నవారికి ఆదాయ పన్ను మినహాయింపు
- మందులు, గుండెలో అమర్చే స్టెంట్లు, మోకాలి చిప్పల మార్పిడి పరికరాల ధరల తగ్గింపు
- అదుపులో ద్రవ్యోల్బణం, బ్యాంకు రుణాలపై తగ్గిన వడ్డీ రేట్లు

### మొదటిసారి దేశంలో అన్ని మూలలకీ విద్యుత్ సౌకర్యం

- స్వాతంత్ర్యానంతరం ఇప్పటికీ కరెంటు లేని 18,000 గ్రామాలకు విద్యుత్ సౌకర్యం.
- చీకటిలో మగ్గుతున్న 2.5 కోట్ల కుటుంబాలకు విద్యుత్ సౌకర్యం

### మెరుగుపడిన పేద కుటుంబాల జీవితాలు

- కోటిన్నర పేద కుటుంబాలకు సొంత ఇళ్ళు
- ఉజ్వల యోజన వల్ల 6 కోట్ల మహిళలకు వంట ఇంటి
- పొగ నుంచి విముక్తి
- పని చేసే పేదవారికి ఆర్థిక భద్రత కల్పన

### చిన్న వ్యాపారస్తులకు వ్యాపారం చేయడం ఇక సులభతరం

- రూ. 40 లక్షల వరకు వార్షిక టర్నోవరు ఉన్న వ్యాపారాలకు జిఎస్‌టి మినహాయింపు
- రూ. 60 లక్షల వరకు వార్షిక టర్నోవరు ఉన్న వ్యాపారాలకు పూర్తి ఆదాయ పన్ను మినహాయింపు
- రూ. 1.5 కోట్ల టర్నోవరు ఉన్న వ్యాపారస్తులు కాంపోజిషన్ పథకంలో చేరే సౌలభ్యం

### మహిళల నాయకత్వంలో అభివృద్ధి

- సుకన్యా సమృద్ధి యోజన ద్వారా బాలికలకు ఆర్థిక భద్రత
- ఉజ్వల యోజన వల్ల 6 కోట్ల మంది మహిళలకు వంట ఇంటి పొగ నుండి విముక్తి
- గర్భిణీ స్త్రీలకు రూ. 6,000/- ఆర్థిక సహాయం
- ప్రసూతి సెలవులు 26 వారాలకు పెంపు

### సాధికార, స్వతంత్ర యువత


- ముద్ర యోజన ద్వారా 15 కోట్ల మందికి రూ. 7 లక్షల కోట్లు
- కళాశాలలో, విశ్వ విద్యాలయాలలో సీట్ల సంఖ్య పెరుగుదల వల్ల యువతకు పెరగనున్న ఉపాధి అవకాశాలు
- యువకుల కలలకు రెక్కలు తొడుగుతున్న స్టార్ట్ అప్ ఇండియా

### నిజమవుతున్న పరిశుభ్ర భారత్

- 10 కోట్ల మరుగుదొడ్ల నిర్మాణం
- బహిరంగ మలమూత్ర విసర్జన రహిత గ్రామాలు 5.5 లక్షలు
- అంతర్జాతీయ నివేదికల ప్రకారం స్వచ్ఛ భారత్ అనేక జీవితాలను కాపాడుతోంది.

### జాతీయ భద్రతకు అత్యధిక ప్రాధాన్యం

- ఉగ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు చారిత్రాత్మక చర్య: ముందు సర్జికల్ స్ట్రైక్& ఇప్పుడు వైమానిక దళ దాడులు
- ఎన్నడూ లేనంతగా పెరిగిన రక్షణ బడ్జెట్
- అనేక సంవత్సరాలుగా సైన్యానికి అందని బుల్లెటను ప్రూఫ్ జాకెట్ల పంపిణీ
- అనేక దశాబ్దాలుగా మాజీ సైనికోద్యోగులకు అందని ప్రయోజనాలు ఓఆర్ఒపి ద్వారా అందజేత







davp 22201/13/0188/1819